RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: తిలకమల్ల రెంజిత్ రెడ్డి

LGTV

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,204 | పేజీలు -12 | బుధవారం - 19 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

## బోల్తా కొట్టిన బండిని పట్టాలెక్కించాం

# ఆరు నెలలకు ఒకసారి పోటీ పరీక్షలు...

### యువకులను కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు

- ఒక్కటొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతోంది
- ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన
- ప్రభుత్వంలోని ప్రతి ఖాళీని భర్తీ చేయాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం
- నిరుద్యోగ యువకుల కలలను సాకారం చేయడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నిస్తుంది



హైదరాబాద్: రాష్ట్రంలో అప్పుల భారం మోస్తూనే ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. బోల్తా కొట్టిన బండిని పట్టాలెక్కించామని, ఇక పరుగెత్తించడమే మిగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువకులను మిగతా 2 లో

## నైరుతి రుతుపవనాలపై ఎల్ నినో ప్రభావం..




### 85 శాతానికే పరిమితం కానున్న వర్షపాతం!

దేశంలో 70 శాతానికి పెరిగిన కరువు ముప్పు అని స్కైమెట్ వెల్లడి

- బలపడుతున్న ఎల్ నినోనే వర్షాల లోటుకు ప్రధాన కారణం
- ఉత్తరాంధ్ర, రాయలసీమలోనూ గణనీయంగా వర్షపాతం లోటు
- సాధారణం కంటే తక్కువ వర్షాలేనన్న భారత వాతావరణ శాఖ




## న్యాయబద్ధమైన భూముల విషయంలో ఆందోళన వద్దు

- గజం ప్రైవేటు భూమికీ ఆటంకం కలిగించం
- మెమోలు, జీవోలతో హక్కులు లభించిన భూ వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ కాలేదు
- 22ఏలో అధికారుల పొరపాటుకు చింతిస్తున్నా
- సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీనికోసం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నాం
- ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు.. టోల్‌ఫ్రీ నంబరు: మంత్రి పొంగులేటి




## ఏపీ కేబినెట్ భేటీ.. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలే ప్రధాన అజెండా

- స్థానిక సంస్థల్లో 33.50 శాతం, పంచాయతీరాజ్ సంస్థల్లో 34.50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ
- పట్టణ స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలి
- బీసీలకు రిజర్వేషన్లపై ఏర్పాటుచేసిన డెడికేటెడ్ కమిషన్ నివేదికపై ఎలా ముందుకు వెళ్లాలి? అన్న కోణంలో మంత్రివర్గంలో కీలక నిర్ణయం




## మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి: హరీశ్ రావు

- రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని మండిపాటు
- పెద్ద తప్పు చేసి క్షమాపణల చెబితే ప్రజల బాధలు తీరవని వ్యాఖ్య
- కల్యాణలక్ష్మి పథకాన్ని సంతానలక్ష్మి పథకంగా మార్చేశారని మండిపాటు

హైదరాబాద్: సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చిక్కులు సృష్టిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి పిచ్చోడి చేతిలో

## 'సేవ్ అమెరికా' చట్టం కోసం పట్టు.. భారత్‌ను చూసి నేర్చుకోవాలన్న ట్రంప్




- 'సేవ్ అమెరికా' చట్టం కోసం పట్టుబడుతున్న డొనాల్డ్ ట్రంప్
- అమెరికా ఎన్నికల్లోనూ ఓటర్ ఐడీ తప్పనిసరి చేయాలని డిమాండ్

## 2027 చివరి నాటికి 10,000 పడకలు

# ఏర్పాటు చేయడమే లక్ష్యం

### ప్రతి ఆరు నెలలకు ఒక మేజర్ హాస్పిటల్: సీఎం రేవంత్ కీలక ప్రకటన

- సనత్‌నగర్‌లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి టిమ్స్ ఆసుపత్రి ప్రారంభం
- ప్రతి ఆరు నెలలకు ఒక ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తామని సీఎం రేవంత్ ప్రకటన
- 32 నెలల్లో వైద్యంపై రూ.21,800 కోట్లు ఖర్చు చేశామన్న ప్రభుత్వం
- గత ప్రభుత్వం శంకుస్థాపనలకే పరిమితమైందని రేవంత్ విమర్శ



హైదరాబాద్: హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో అత్యాధునిక వసతులతో నిర్మించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆసుపత్రిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మిగతా 2 లో




## వందేమాతరం అలా పాడటం నేరమైతే.. గాంధీ, నెహ్రూపైనా కేసులు పెట్టండి: ఖర్గే

- వందేమాతరం వివాదంపై స్పందించిన ఖర్గే
- సోనియా, రాహుల్‌పై ఫిర్యాదును ప్రశ్నించిన ఖర్గే
- గాంధీ, నెహ్రూ పాడిన వందేమాతరమే పాడామని వివరణ
- అది నేరమైతే వారిపైనా కేసులు పెట్టాలని వ్యాఖ్య

## పాక్ సుప్రీంకోర్టు కీలక ఆదేశం.. జైలు నుంచి ఆసుపత్రికి ఇమ్రాన్




- పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు సుప్రీంకోర్టులో భారీ ఊరట
- ఆరోగ్యం క్షీణిస్తుండటంతో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని ఆదేశం




## దేశ ప్రగతికి మీరే మార్గదర్శి.. నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు బర్త్‌డే విషెస్

- 'ఎక్స్' వేదికగా విషెస్ తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు
- దేశ ప్రగతికి మీ మార్గనిర్దేశం కొనసాగాలని ఆకాంక్ష
- సంపూర్ణ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రార్థన

## వైసీపీ హయాంలో ఫేక్ డేటా..

# మేం వచ్చాక ప్రక్షాళన చేశాం

### గత వైసీపీ ప్రభుత్వం ఫేక్ డేటాను చూపించిందని ఆరోపణ

- మా హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరిగాయన్న లోకేశ్
- డేటా ప్రక్షాళన తర్వాత ప్రవేశాల సంఖ్య పెరిగిందని వెల్లడి
- గత రెండేళ్లలో ఏ ప్రభుత్వ పాఠశాలను మూసివేయలేదని స్పష్టీకరణ



అమరావతి: తమ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఫేక్ డేటా కారణంగా మిగతా 2 లో

## మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి

# ఒక ఎకరం భూమి ఇస్తాం

### భూ లక్ష్మి పథకం కింద పేదలకు ఎకరం చొప్పున ఇస్తామన్న కవిత

- రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలేనని విమర్శ
- రాష్ట్రంలో రేవంత్, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ సాగుతోందని ఆరోపణ




హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం మిగతా 2 లో

## వందేమాతరం అలా పాడటం నేరమైతే..
# గాంధీ, నెహ్రూపైనా కేసులు పెట్టండి: ఖర్గే

హైదరాబాద్: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వందేమాతరం వివాదంపై తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఫిర్యాదు చేయడాన్ని ప్రశ్నించారు. తాము పాడిన వందేమాతరం కొత్తది కాదని చెప్పారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ పాడినదే తాము పాడామని స్పష్టం చేశారు. అది నేరమైతే వారిపైనా కేసులు పెట్టాలని వ్యాఖ్యానించారు. ఆగస్టు 15న కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో వందేమాతరం ఆలాపనపై వివాదం మొదలైంది. ఖర్గే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తర్వాత వందేమాతరం ఆలపించారు. అయితే పార్టీ నిర్ణయం ప్రకారం తొలి రెండు చరణాలతో ముగించాల్సిన గేయాన్ని పూర్తిగా ఆలపించారు. గాయకులు కొనసాగించడాన్ని సోనియా గాంధీ గమనించి వారిని ఆపేందుకు ప్రయత్నించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఘటనపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు అందింది. వందేమాతరం ఆలాపనను అడ్డుకునేందుకు ప్రయత్నించారంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదుదారు కోరారు. దీనిపై ఖర్గే స్పందిస్తూ.. గత 18 ఏళ్లుగా కాంగ్రెస్ పాడుతున్న వందేమాతరం గీతాన్నే తాజాగా కూడా ఆలపించామని చెప్పారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే గేయాన్ని ఆలపించిందని గుర్తుచేశారు. వందేమాతరం విషయంలో కాంగ్రెస్ ఎప్పుడో తీర్మానం చేసిందని ఖర్గే తెలిపారు. భవిష్యత్తులో మరో ప్రభుత్వం వస్తే, వారు ఏ నిర్ణయం తీసుకుంటే అది అందరూ పాటించాలా? అని ప్రశ్నించారు.

# మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి

హైదరాబాద్: సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చిక్కులు సృష్టిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 22ఏ నిషేధిత భూముల జాబితాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో జరిగిన పెద్ద తప్పిదానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించకపోతే... ముఖ్యమంత్రి, మంత్రులు కలిసే ఈ భూదందా చేశారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయని వ్యాఖ్యానించారు. పెద్ద తప్పు చేసి ఇప్పుడు క్షమాపణలు చెబితే ప్రజల బాధలు తీరవని, అసలు ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చాలని ఆదేశించిందని ఎవరో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పులను అధికారుల మీదికి నెట్టి తప్పించుకోవాలని చూడటం సరికాదని, వారు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ కూడా పనిచేయడం లేదని విమర్శించారు. భూములను నిషేధిత జాబితాలో పెట్టిందే ప్రభుత్వమేనని, ప్రజల నుంచి మళ్లీ దరఖాస్తులు తీసుకోకూడదని వెంటనే ఆ జాబితా నుంచి తొలగించాలని హరీశ్ రావు స్పష్టం చేశారు. 2008లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యూఎల్సీని రద్దు చేయడంతో ఆ స్థలాలు పట్టా భూములుగా మారాయని... అలాగే జీఓల ద్వారా మినహాయింపు పొందిన హెచ్ఎండీఏ, హుడా భూములను ఇప్పుడు 22ఏలో పెట్టి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కల్యాణలక్ష్మి పథకం 'సంతానలక్ష్మి'గా మారిపోయిందని, పెళ్లి సమయానికి అందాల్సిన సాయం పిల్లలు పుట్టిన తర్వాత గానీ రావడం లేదని ఎద్దేవా చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తప్పు చేసిన కాంగ్రెస్ నేతలను చట్టపరంగా శిక్షిస్తామని హెచ్చరిస్తూ, 22ఏ భూముల అంశంపై కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీ వేదికగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

## మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి
# ఒక ఎకరం భూమి ఇస్తాం: కవిత

హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కావచ్చు కానీ, పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అదేమి అంటే ఎంపవర్మెంట్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా పేదల అసైన్డ్ భూములనే లాక్కుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సోదరుల, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ, రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం దాదాపు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కుందని, ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్లుగా పేదల అసైన్డ్ భూములపై వారికే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి 'మేకవన్నె పులి' లాంటి వారని... ఆయన చెప్పేది సామాజిక న్యాయం అయితే, చేసేది ఆటవిక న్యాయమని విమర్శించారు. కేబినెట్ తో పాటు ప్రభుత్వ సలహాదారులు, ఆర్థిక కమిషన్ల నియామకాల వరకు బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయం నడుస్తోందని మండిపడ్డారు.

## దేశ ప్రగతికి మీరే మార్గదర్శి.. నిర్మలా సీతారామన్‌కు
# సీఎం చంద్రబాబు బర్త్‌డే విషెస్

అమరావతి: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నేడు ఆమె పుట్టినరోజు సందర్భంగా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన ఒక ప్రత్యేక సందేశాన్ని పోస్ట్ చేశారు. నిర్మలా సీతారామన్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ చంద్రబాబు ట్వీట్ చేశారు. "గౌరవనీయ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు అచంచలమైన శక్తితో దేశ ప్రగతికి మార్గనిర్దేశం చేస్తూ, సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ప్రార్థిస్తున్నాను" అని చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. నిర్మలా సీతారామన్ పుట్టినరోజు కావడంతో ప్రధానమంత్రితో పాటు పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాజకీయ, వ్యాపార రంగ ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# వైసీపీ హయాంలో ఫేక్ డేటా..
# మేం వచ్చాక ప్రక్షాళన చేశాం: మంత్రి లోకేశ్

అమరావతి: తమ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఫేక్ డేటా కారణంగా ప్రవేశాల సంఖ్య తప్పుగా నమోదైందని, తాము అధికారంలోకి వచ్చాక దాన్ని సరిచేశామని ఆయన పేర్కొన్నారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు గణనీయంగా తగ్గాయని విమర్శించారు. 2022-23లో 7.6%, 2023-24లో 3.03%, 2024-25లో 3.24% చొప్పున ప్రవేశాలు తగ్గాయని గణాంకాలతో సహా వివరించారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నకిలీ డేటాను తొలగించామని, అవకతవకలను నివారించామని లోకేశ్ చెప్పారు. ఈ ప్రక్షాళన కారణంగా 2025-26లో ప్రవేశాలు 1.69% తగ్గినట్లు కనిపించినా, 2026-27 విద్యా సంవత్సరానికి వచ్చేసరికి 0.94% మేర ప్రవేశాలు పెరిగాయని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో ఒక్క ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు కూడా మూసివేయలేదని మంత్రి సభకు తెలియజేశారు.

## 2027 చివరి నాటికి 10,000 పడకలు
# ఏర్పాటు చేయడమే లక్ష్యం

హైదరాబాద్: హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో అత్యాధునిక వసతులతో నిర్మించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆసుపత్రిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రతి ఆరు నెలలకోసారి ఒక ప్రధాన ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా సీఎం ఒక కీలక ప్రకటన చేశారు. ఉస్మానియా జనరల్ ఆసుపత్రి పునర్నిర్మాణంతో పాటు ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 2027 డిసెంబర్ నాటికి ఈ ఆసుపత్రులన్నింటినీ పూర్తి చేసి, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్యశాలల్లో అదనంగా 10 వేల పడకలను అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం టిమ్స్ ఆసుపత్రులకు కేవలం శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకుందని, తమ ప్రభుత్వం వాటిని పూర్తి చేసి ఆచరణలో చూపిస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన 32 నెలల పాలనలో ఆరోగ్య రంగంపై రూ. 21,800 కోట్లు ఖర్చు చేసిందని, ఇందులో ఆరోగ్యశ్రీ కింద రూ. 2,700 కోట్లు, సీఎం సహాయ నిధి నుంచి రూ. 2,500 కోట్లు వెచ్చించామని తెలిపారు. వైద్యం, విద్యపై పెట్టే ఖర్చును తమ ప్రభుత్వం భవిష్యత్తు కోసం చేసే పెట్టుబడిగా భావిస్తామని ఆయన పేర్కొన్నారు. అదనపు పని గంటలు కేటాయించే సూపర్ స్పెషాలిటీ వైద్యులకు, సిబ్బందికి తగిన ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషల్లో శిక్షణనిచ్చి, అంతర్జాతీయ స్థాయిలో వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇదే వేదికపై నుంచి 'టీజీ సేఫ్', 'ఆరోగ్య దీపిక' పాలిక్లినిక్‌లను సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. వెయ్యి రోజుల్లోనే నిర్మాణం పూర్తి చేసిన నిమ్స్ వైద్య బృందాన్ని, ఆసుపత్రి నిర్మాణ సంస్థ మేఘా ఇంజినీరింగ్ ప్రతినిధులను ఈ సందర్భంగా సన్మానించారు.

# న్యాయబద్ధమైన భూముల విషయంలో ఆందోళన వద్దు

హైదరాబాద్: 'ఈ ప్రభుత్వం గజం ప్రైవేటు భూమికి కూడా ఆటంకం కలిగించదు. న్యాయబద్ధమైన భూముల విషయంలో ఆందోళన వద్దు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ప్రభుత్వ జీవోలు, మెమోలతో హక్కులు లభించిన భూములకు సంబంధించిన కాపీలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ కాలేదు. గతేడాది హైకోర్టు ఆదేశాలతో 22ఏ జాబితాను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. పాత వివరాలు కూడా వాటిలో ఉండటంతో నిషేధిత భూముల సమస్య వచ్చి పడింది' అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమస్య ప్రధానంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలతోపాటు సంగారెడ్డి జిల్లాలో కొంత భాగం ఉందన్నారు. సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీనికోసం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నామని, ఫిర్యాదులు, సలహాల స్వీకరణకు టోల్‌ఫ్రీ నంబరును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 22 ఏను బూచిగా చూపి ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎక్కువగా మేడ్చల్ జిల్లాలో..

'22 ఏ జాబితాలో ప్రైవేటు ఆస్తులు చేరాయంటూ ఎక్కువగా మేడ్చల్ జిల్లా పరిధిలో 511 దరఖాస్తులు వచ్చాయి. రంగారెడ్డి జిల్లాలో 146, హైదరాబాద్ 49, సంగారెడ్డి జిల్లాలో 38 నిషేధిత జాబితాలో పెట్టారని దరఖాస్తులు ఇచ్చారు. ఈ సమస్యపై కలెక్టర్లు, రిజిస్ట్రేషన్ల అధికారులతో సుదీర్ఘంగా చర్చించా. గతంలో అర్బన్ ల్యాండ్ సీలింగ్(యూఎల్‌సీ) అంటే ప్రభుత్వ భూములు.. దీనికి సంబంధించి 325 అర్థమైన కేసులు వచ్చాయి. ఒకసారి స్పష్టత వచ్చినవి కూడా నిషేధిత జాబితాలో చేరినట్లు గుర్తించాం. ఈ విషయంలో అధికారుల పొరపాటు ఉంది. దీనికి నేనేమీ బుకాయించడం లేదు. వారి చర్యల వల్ల సామాన్యులు ఇబ్బంది పడ్డందుకు చింతిస్తూ.. క్షమాపణలు చెబుతున్నా. ఈ నెలాఖరు కల్లా దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తాం. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీల నుంచి బహిరంగ వేలంపాటల ద్వారా కొనుగోలు చేసిన స్థలాలు, భూములకు సంబంధించిన జీవోలు ఆన్‌లైన్‌లో లేవు. అయినప్పటికీ పేపర్లపై రిజిస్ట్రేషన్లు జరిగాయి. సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. భూదాన్ భూముల పెండింగ్ సమస్యలు, వివాదాల పరిష్కారానికి నివేదిక రూపొందిస్తున్నాం. హైదరాబాద్‌లోని అల్విన్ కాలనీ, ఆస్‌బెస్టాస్ కాలనీల్లోని ప్రభుత్వ, ప్రైవేటు భూములను వర్గీకరించి న్యాయం చేయాలని ఆదేశించాం.

**టోల్ ఫ్రీ నంబరు 1800 599 4788..**

భూ సేకరణతో ప్రభుత్వం కొంత విస్తీర్ణం సేకరిస్తే మిగిలిన భూమిని కూడా 22 ఏలో చేర్చారు. ఇలాంటి సమస్యలు అనేకం ఉన్నాయి. వీటిని పరిష్కరించే బాధ్యత తీసుకుంటున్నాం. తహసీల్దారు, ఆర్డీవో, కలెక్టర్, సబ్‌రిజిస్ట్రార్, జిల్లా రిజిస్ట్రార్‌లకు దరఖాస్తులు ఇవ్వొచ్చు. 1800 599 4788 టోల్ ఫ్రీ నంబరుకు కూడా ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. సలహాలు పొందొచ్చు. మూడు రోజుల్లోగా సమాధానం లభిస్తుంది. రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేని కేసుల్లో కారణం ఏంటనేది అధికారులు స్పష్టంగా ప్రజలకు చెప్పాలి. ప్రస్తుతం ఇబ్బందులు పడుతున్న వారికి ప్రత్యేకంగా స్లాట్ కేటాయించి అత్యవసరంగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తున్నా. కొన్ని భూములకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి ఉంటే ప్రక్రియ పూర్తికాని పక్షంలో తిరిగి చెల్లింపులు చేయాలి' అని మంత్రి పొంగులేటి తెలిపారు.

## 'సేవ్ అమెరికా' చట్టం కోసం పట్టు..
# భారత్‌ను చూసి నేర్చుకోవాలన్న ట్రంప్

ఢిల్లీ: దేశంలో ఎన్నికల సంస్కరణల కోసం తాను ప్రతిపాదించిన 'సేవ్ అమెరికా చట్టం' ఆమోదం పొందడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎన్నికల వ్యవస్థను ఉదాహరణగా చూపారు. అమెరికా ఫెడరల్ ఎన్నికలలో ఓటు వేయడానికి కఠినమైన ఫోటో గుర్తింపు కార్డు (ఓటర్ ఐడీ), పౌరసత్వ ధ్రువీకరణ తప్పనిసరి చేయాలని ఆయన మరోసారి డిమాండ్ చేశారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "గుర్తింపు కార్డు లేకుండా అమెరికాలో ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఈ మధ్య నన్ను ప్రశ్నించారు" అని ట్రంప్ అందులో పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన భారత సార్వత్రిక ఎన్నికల గురించి ప్రస్తావిస్తూ.. 64.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, వారిలో ప్రతి ఒక్కరూ ఫొటో గుర్తింపు కార్డు చూపించారని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన వారు ఒక శాతం కంటే తక్కువేనని ఆయన గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో "మనం తక్షణమే 'సేవ్ అమెరికా చట్టాన్ని' ఆమోదించాలి" అని ట్రంప్ పిలుపునిచ్చారు. 'సేఫ్గార్డ్ అమెరికన్ ఓటర్ ఎలిజిబిలిటీ యాక్ట్'గా పిలిచే ఈ బిల్లు ప్రకారం, ఫెడరల్ ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకోవడానికి పౌరసత్వానికి సంబంధించిన పత్రాలను సమర్పించాలి. ఓటు వేసేటప్పుడు తప్పనిసరిగా ఫొటో ఐడీ చూపించాలి. మెయిల్-ఇన్ ఓటింగ్‌పై కూడా కఠిన నిబంధనలు ఉంటాయి. ఈ బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభలో ఆమోదం లభించినా, సెనెట్‌లో మాత్రం ముందుకు కదల్లేదు. ప్రస్తుతం సెనెట్ విరామంలో ఉంది. భారత్, బ్రెజిల్ వంటి దేశాలు ఓటర్ గుర్తింపును బయోమెట్రిక్ లేదా ఇతర ధ్రువీకరణ వ్యవస్థలతో అనుసంధానించాయని, కానీ అమెరికాలో మాత్రం పౌరసత్వం విషయంలో స్వీయ ధ్రువీకరణపైనే ఆధారపడుతున్నామని వైట్ హౌస్ గతంలోనే పేర్కొంది. ఎన్నికల సమగ్రతను కాపాడటానికి ఈ సంస్కరణలు అవసరమని ట్రంప్ చాలాకాలంగా వాదిస్తున్నారు.

## నైరుతి రుతుపవనాలపై ఎల్ నినో ప్రభావం..
# 85 శాతానికే పరిమితం కానున్న వర్షపాతం!

ఢిల్లీ: ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్, 2026 నైరుతి రుతుపవనాలపై ఆందోళనకర అంచనాలను విడుదల చేసింది. దేశవ్యాప్తంగా వర్షపాతం దీర్ఘకాల సగటు (ఎల్‌పీఏ)లో కేవలం 85 శాతం మాత్రమే నమోదవుతుందని, దీంతో కరువు ముప్పు 70 శాతానికి పెరిగిందని స్పష్టం చేసింది. ఏప్రిల్‌లో 94 శాతం వర్షపాతం ఉంటుందని అంచనా వేసిన సంస్థ, తాజా పరిస్థితులతో తన అంచనాను గణనీయంగా తగ్గించింది. బలపడుతున్న ఎల్ నినో పరిస్థితుల కారణంగానే ఈ సవరణ చేసినట్లు స్కైమెట్ తెలిపింది. సెప్టెంబర్ నాటికి ఇది 'సూపర్ ఎల్ నినో' స్థాయికి చేరవచ్చని స్కైమెట్ మేనేజింగ్ డైరెక్టర్ జతిన్ సింగ్ పేర్కొన్నారు. ఆగస్టులో 84 శాతం, సెప్టెంబర్‌లో 80 శాతం మాత్రమే వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు. ఇండియన్ ఓషన్ డైపోల్ (ఐవోడీ) సానుకూలంగా మారినా, దాని ప్రభావంపై అనిశ్చితి నెలకొంది. ప్రస్తుతం జూన్ 1 నుంచి ఆగస్టు మధ్య వరకు దేశంలో వర్షపాతం ఇప్పటికే 13 శాతం లోటుతో ఉంది. ముఖ్యంగా దక్షిణ ద్వీపకల్పంలో 21 శాతం లోటు నమోదవగా, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోనూ వర్షపాతం తక్కువగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో ఈ లోటు ఏకంగా 27 శాతంగా ఉంది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కూడా రుతుపవనాల రెండో అర్ధభాగంలో వర్షాలు సాధారణం కంటే తక్కువగానే ఉంటాయని అంచనా వేసింది. మొత్తం సీజన్‌లో 90 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ గతంలో వెల్లడించింది. తాజా పరిణామాలతో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని, రైతులు ఆందోళన చెందుతున్నారు.

## ఆ మున్సిపాలిటీల విలీన ప్రక్రియ...
# స్థానిక ఎన్నికల తర్వాతే: సీఎం చంద్రబాబు

అమరావతి, ఆగస్టు 18: ద్రవ్యోల్బణం పెరుగుతున్నందున ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర మంత్రివర్గం అంజెడా అంశాలు ముగిశాక వివిధ పరిణామాలపై సీఎం చర్చించారు. సోషల్ మీడియాలో వస్తున్న నెగిటివ్ కామెంట్లపై ధీటుగా స్పందించాలని మంత్రులకు సూచించారు. అక్టోబర్‌లోగా స్థానిక ఎన్నికలు జరగకుంటే రూ.12150 కోట్లు అర్బన్ లోకల్ బాడీ నిధులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. న్యాయ పరిధిలో 23 మున్సిపాలిటీల విలీన ప్రక్రియను తర్వాత చూసుకుందామని.. ముందైతే అన్నింటిలోనూ ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. మద్యం బ్రాండ్‌లు పిచ్చి పిచ్చి పేర్లతో రాకుండా కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అక్రమార్కులు కంటైనర్లలో ఇసుక తరలింపుకు యత్నిస్తుంటే కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## ఏపీ కేబినెట్ భేటీ.. బీసీలకు
# 34 శాతం రిజర్వేషన్ల అమలే ప్రధాన అజెండా

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలే ప్రధాన అజెండాగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది. సచివాలయం మొదటి బ్లాక్‌లో జరుగుతున్న ఈ భేటీలో దాదాపు 55కు పైగా అజెండా అంశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై మంత్రివర్గం కీలకంగా చర్చించనుంది. కేబినెట్ భేటీ అనంతరం బీసీలకు స్థానిక సంస్థల్లో 33.50 శాతం, పంచాయతీరాజ్ సంస్థల్లో 34.50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేయనుంది. బీసీలకు రిజర్వేషన్లపై ఏర్పాటుచేసిన డెడికేటెడ్ కమిషన్ నివేదికపై ఎలా ముందుకు వెళ్లాలి? అన్న కోణంలో మంత్రివర్గంలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. కమిషన్ నివేదికను అమలుచేస్తే బీసీలకు 34 శాతం రిజర్వేషన్ వీలు పడదు కాబట్టి, ప్రత్నాయ్నాయాలేంటి? అన్న విషయంలో లోతుగా చర్చించనున్నట్టు సమాచారం. పట్టణ స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం, ఆ తీర్మానానికి నేడు మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపనుంది.

# బీసీ రిజర్వేషన్లు, ప్రత్యక్ష ఎన్నికలకు ఆమోదం!



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సుదీర్ఘ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ప్రధానంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనకు, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలన్న నిర్ణయానికి మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ప్రకారం పంచాయతీరాజ్ సంస్థల్లో 34.50 శాతం, ఇతర స్థానిక సంస్థల్లో 33.50 శాతం రిజర్వేషన్లు బీసీలకు వర్తింపజేయాలని కేబినెట్ తీర్మానించింది. అయితే, బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ నివేదికపై సమావేశంలో లోతుగా చర్చ జరిగింది. కమిషన్ సిఫార్సులతో 34 శాతం రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరడం కష్టమని భావించిన మంత్రివర్గం, ప్రత్యామ్నాయ మార్గాలపై సమీక్షించి తుది నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు త్వరలో జారీ కానున్నాయి. మరో కీలక నిర్ణయంగా, పట్టణ స్థానిక సంస్థలైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అధిపతులను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానానికి కేబినెట్ అధికారికంగా ఆమోదం తెలిపింది. ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా తీసుకున్న ఈ నిర్ణయానికి తాజా సమావేశంతో చట్టబద్ధత కల్పించారు. ఈ రెండు ప్రధాన అంశాలతో పాటు, దాదాపు 55కు పైగా అజెండా అంశాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి, పలు పాలనాపరమైన, అభివృద్ధి సంబంధిత నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం.

# చెన్నై వెళుతున్న చంద్రబాబు.. షెడ్యూల్ ఖరారు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల చెన్నై పర్యటన షెడ్యూల్ ఖరారైంది.నేడు, రేపు, ఆయన తమిళనాడు రాజధాని చెన్నైలో పర్యటించనున్నారు. రేపు (ఆగస్టు 19) సాయంత్రం 5.30 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో చెన్నై బయలుదేరి వెళ్లనున్న సీఎం, రాత్రి చెన్నైలోని తాజ్ ఫిషర్‌మ్యాన్స్ కోవ్ రిసార్ట్‌లో బస చేయనున్నారు. పర్యటనలో భాగంగా ఎల్లుండి (ఆగస్టు 20) ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించనున్న 31వ 'సదరన్ జోనల్ కౌన్సిల్' సమావేశంలో చంద్రబాబు పాల్గొంటారు. దక్షిణ భారత రాష్ట్రాల మధ్య ఉన్న పలు కీలక అంశాలపై ఈ భేటీలో చర్చించనున్నారు. సమావేశం ముగిసిన అనంతరం అదే రోజు సాయంత్రం 5.15 గంటలకు చంద్రబాబు అమరావతిలోని తన ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

# పాక్ సుప్రీంకోర్టు కీలక ఆదేశం..
# జైలు నుంచి ఆసుపత్రికి ఇమ్రాన్

ఢిల్లీ: పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ) అధినేత ఇమ్రాన్ ఖాన్‌కు దేశ అత్యున్నత న్యాయస్థానంలో భారీ ఊరట లభించింది. జైలులో ఆయన ఆరోగ్యం క్షీణిస్తోందన్న ఆందోళనల నేపథ్యంలో మెరుగైన చికిత్స కోసం ఇమ్రాన్‌ను తక్షణమే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. గత కొంతకాలంగా ఆయన కుటుంబ సభ్యులు, పీటీఐ పార్టీ నాయకులు చేస్తున్న డిమాండ్‌కు ఈ ఆదేశాలతో ముగింపు పలికింది. పీటీఐ అధికార ప్రతినిధి నయీమ్ హైదర్ పంజుతా వెల్లడించిన వివరాల ప్రకారం.. 48 గంటల్లోగా ఇమ్రాన్ ఖాన్‌ను ఇస్లామాబాద్‌లోని షిఫా ఇంటర్నేషనల్ ఆసుపత్రికి తరలించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సెప్టెంబర్ 16 వరకు ఆయన అక్కడే చికిత్స పొందుతారని కోర్టు పేర్కొంది. సుప్రీంకోర్టు తీర్పును పీటీఐ స్వాగతించింది. "ఈ తీర్పు చాలా సంతోషకరం. ఇది ముందే జరిగి ఉంటే, ఆయన కంటి చూపు, సాధారణ ఆరోగ్యం ఇంతగా క్షీణించేవి కావు" అని పీటీఐ మరో అధికార ప్రతినిధి జుల్ఫికర్ బుఖారీ వ్యాఖ్యానించారు. వైద్యులందరూ సంతృప్తి చెందే వరకు ఆయన ఆసుపత్రిలోనే ఉండాలని ఆకాంక్షించారు. 73 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్, 2022లో అవిశ్వాస తీర్మానంలో అధికారం కోల్పోయిన తర్వాత పలు కేసుల్లో చిక్కుకున్నారు. 2023 ఆగస్టు నుంచి ఆయన జైలు జీవితం గడుపుతున్నారు. తనపై నమోదైన కేసులన్నీ రాజకీయ ప్రేరేపితమైనవని ఆయన మొదటి నుంచి ఆరోపిస్తున్నారు. జైలులో ఉన్నప్పటి నుంచి ఇమ్రాన్ ఆరోగ్యంపై ఆయన కుమారులు పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశారు. జైలులో ఉండగా ఆయన కుడి కంటి చూపు చాలా తగ్గిపోయిందని లాయర్లు కూడా తెలిపారు. 'తోషాఖానా' (ప్రభుత్వ బహుమతులు), చట్టవిరుద్ధ వివాహం వంటి పలు కేసులను ఇమ్రాన్ ఎదుర్కొంటున్నారు. కొన్ని కేసుల్లో ఆయనకు విధించిన శిక్షలపై స్టే లభించగా, మరికొన్నింటిపై అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలువురు క్రికెట్ దిగ్గజాలు ఇమ్రాన్ జైలు పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆయనకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికలకు ముందు పీటీఐ పార్టీ ఎన్నికల గుర్తును రద్దు చేయడంతో ఆ పార్టీ అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీ చేయాల్సి వచ్చిన విషయం తెలిసిందే.

# బోల్తా కొట్టిన బండిని పట్టాలెక్కించాం

హైదరాబాద్: రాష్ట్రంలో అప్పుల భారం మోస్తూనే ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. బోల్తా కొట్టిన బండిని పట్టాలెక్కించామని, ఇక పరుగెత్తించడమే మిగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువకులను కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హితవు పలికారు. ప్రజా ప్రభుత్వం రైతు, మహిళ, యువతకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ ఒక్కటొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతోందని చెప్పారు. విడతల వారిగా ప్రభుత్వంలోని ఖాళీలన్నీ భర్తీ చేస్తామని పునరుద్ఘాటించారు. నిరుద్యోగ యువకుల కలలను సాకారం చేయడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నిస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా పాలన -- ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా పరకాల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాదాపు రూ.424 కోట్ల మేరకు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రజాప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి ఏడాదిలోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.

నిరుద్యోగ యువతకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యతనిస్తోందని, ఇటీవలి కాలంలో పోలీసు నియామకాలకు నోటిఫికేషన్ జారీ చేయడమే కాకుండా వయో పరిమితిని కూడా సడలించామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. విడతల వారిగా నియామకాలు చేపడుతామని, రాబోయే కాలంలో ఖాళీలన్నింటినీ భర్తీ చేస్తామని సీఎం స్పష్టం చేశారు. రైతులు, ఆడబిడ్డలు, నిరుద్యోగ యువకుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని, ఇలాంటి సమయంలో యువకులు సమయం వృథా చేసుకోవద్దని సూచించారు. వరంగల్ జిల్లాకు చైతన్యం, ఉద్యమ చరిత్ర, పోరాట స్ఫూర్తి ఉందని, స్వాతంత్ర్యానంతరం కూడా ఈ జిల్లా నుంచి ప్రజా జీవితంలో సర్వం ఒడ్డిన మహనీయులు ఉన్నాయని గుర్తుచేశారు.సెప్టెంబర్ నెలలో శాసనసభ సమావేశాలను నిర్వహిస్తామని, అనుభవజ్ఞులైన ప్రతిపక్ష నాయకుడు కె. చంద్రశేఖర్ రావు గారు సభకు హాజరై అభివృద్ధి, సంక్షేమంపై చర్చించి అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## ఢిల్లీ ఎయిమ్స్‌లో జేపీ నడ్డాకు గుండె చికిత్స..
# నిలకడగా ఆరోగ్యం



ఢిల్లీ: కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో చేరిన ఆయనకు వైద్యులు యాంజియోప్లాస్టీ నిర్వహించారు. నిన్న ఈ చికిత్స జరగ్గా, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఎయిమ్స్ వర్గాలు నేడు ఒక అధికారిక ప్రకటనలో తెలిపాయి. ఆయనను కార్డియాలజీ విభాగంలో వైద్యుల పర్యవేక్షణలో ఉంచినట్లు పేర్కొన్నాయి. వివరాల్లోకి వెళితే.. ఆగస్టు 13వ తేదీ సాయంత్రం జేపీ నడ్డాకు కాస్త నలతగా అనిపించడంతో కుటుంబ సభ్యులు ఆయనను ఎయిమ్స్‌కు తరలించారు. అక్కడ వైద్యులు ఆయన ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి, అవసరమైన వైద్య పరీక్షలు చేశారు. ఇందులో భాగంగా ఆగస్టు 14న ఆయనకు కరోనరీ యాంజియోగ్రఫీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష ఫలితాల ఆధారంగా వైద్యుల బృందం యాంజియోప్లాస్టీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు నిన్న ఆయనకు విజయవంతంగా యాంజియోప్లాస్టీ చికిత్స పూర్తిచేశారు. "గౌరవనీయ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డాకు ఆగస్టు 17న యాంజియోప్లాస్టీ జరిగింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. ఢిల్లీ ఎయిమ్స్‌లోని కార్డియాలజీ విభాగంలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు" అని ఎయిమ్స్ తన ప్రకటనలో స్పష్టం చేసింది.

ఏమిటీ యాంజియోప్లాస్టీ, యాంజియోగ్రఫీ?

సాధారణంగా గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల్లో పూడికలు లేదా అడ్డంకులు ఏర్పడినప్పుడు వాటిని తొలగించడానికి యాంజియోప్లాస్టీ చికిత్స చేస్తారు. దీనిని పెర్క్యుటేనియస్ కరోనరీ ఇంటర్వెన్షన్ (పీసీఐ) అని కూడా అంటారు. ఇది అతితక్కువ కోతతో చేసే సురక్షితమైన ప్రక్రియ. ఒక సన్నని ట్యూబ్ (కాథెటర్) ద్వారా చిన్న బెలూన్‌ను రక్తనాళంలోకి పంపించి, అడ్డంకి ఉన్నచోట ఉబ్బించడం ద్వారా రక్త ప్రసరణను పునరుద్ధరిస్తారు. దీనికి ముందు చేసే కరోనరీ యాంజియోగ్రఫీ అనేది ఒక నిర్ధారణ పరీక్ష. దీని ద్వారా రక్తనాళాల్లోని అడ్డంకులను గుర్తిస్తారు. ప్రస్తుత మోదీ ప్రభుత్వంలో జేపీ నడ్డా ఆరోగ్య శాఖతో పాటు రసాయనాలు, ఎరువుల శాఖల మంత్రిగా కూడా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన బీజేపీ జాతీయ అధ్యక్షుడిగానూ పనిచేశారు. ఇటీవలి వారాల్లో ఆయన చాలా చురుగ్గా ఉంటూ దేశవ్యాప్తంగా పలు ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలపై సమీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ, యాంజియోగ్రఫీలో గుర్తించిన వివరాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యల గురించి ఆసుపత్రి వర్గాలు పూర్తి సమాచారం వెల్లడించలేదు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## పేదల పెళ్లిళ్లకు గండికొట్టిన రేవంత్ సర్కార్

### నార్సింగి సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి




గండిపేట, ఆగస్టు 17 (లోకల్ గైడ్): గత బిఆర్ఎస్ ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజల సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాల కు చెందిన పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు రేవంత్ సర్కార్ గండి కొట్టిందని నార్సింగి సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం నార్సింగి సర్కిల్ గండిపేట చౌరస్తా వద్ద తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ఎత్తున నిరసన ర్యాలీ



నిర్వహించి గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి కి మహిళల ఉసురు తగులుతుందని హెచ్చరించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2,500 నగదును ఇప్పటికే మంగళం పాడారని ఎద్దేవా చేశారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పై హైకోర్టు స్టే ఇవ్వడంపై కౌంటర్ ఫైల్ దాఖలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని మండిపడ్డారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల అభ్యున్నతికి కెసిఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోని అత్యుత్తమ రాష్ట్రంగా నిలిచిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా పేరెంటి ఆడపడుచులకు షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి సంక్షేమ పథకాలు రూ. 1,16,116 ఆర్థిక సహాయం చేసి అండగా ఆసరాగా నిలిచిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి సంక్షేమ పథకాల చెక్కులు నిలిపివేత తో - నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక భారం పడుతుందన్నారు. రద్దుచేసి పేదింటి ఆడపడుచుల పొట్ట కొట్టారని నిరసన ఆందోళనల చేపట్టారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు ముక్తార్, మాజీ సర్పంచ్ ఉప్పల్ ముత్యాలు, సీనియర్ నాయకులు రవి యాదవ్, వెంకటేష్, రాములు, శాంతి నాయక్, శ్రీనివాస్, జైసింహ, మహిళా అధ్యక్షురాలు నిసా బేగం, మల్లేష్, వార్డు మెంబర్ గణేష్ ముదిరాజ్, గణేష్ రెడ్డి, పెద్దపులి కిషన్, శ్రీకాంత్ రెడ్డి, వాసు, ఫరీదా బేగం, సీమా బేగం, క్షేమమా బేగం, సల్మా బేగం, రజనీకాంత్, అరుణ, రేణుక, కవిత తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే పునరుద్ధరించాలి- బి ఆర్ ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్.

### పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసిన కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్.




రాజేంద్ర నగర్ ఆగస్టు 17, ( లోకల్ గైడ్ ): హైకోర్టు తీర్పును సాకుగా చూపి పేదింటి ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని బిఆర్ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ. కేటీఆర్ పిలుపు మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ సర్కిల్ ముఖ్య నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. హై కోర్ట్ సాకుచూపి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. ఈ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పేద కుటుంబాల్లో ఆడబిడ్డ వివాహం కోసం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 అక్టోబర్ 2న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించారని గుర్తుచేశారు. ప్రారంభంలో రూ.51 వేలుగా ఉన్న ఆర్థిక సహాయాన్ని దశలవారీగా రూ.75,116కు, అనంతరం రూ.1,00,116కు పెంచి పేద కుటుంబాలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందించారని, కరోనా వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలో కూడా కళ్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగిస్తూ పేద కుటుంబాలకు భరోసా కల్పించారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మితో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామన్న సీఎం హామీ ఏమైంది....కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి దానినే రద్దు చేసే కుట్రకు ఈ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఎన్నికల హామీ ప్రకారం తులం బంగారం కోసం ఆడబిడ్డలు, వారి కుటుంబాలు ప్రశ్నిస్తుండటంతో ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పథకాన్నే ఎత్తివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. హైదర్గూడా డివిజన్ అధ్యక్షులు నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రాజకీయ కక్ష సాధింపులను పక్కనపెట్టి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిస్థాయిలో కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను వెంటనే పరిష్కరించి ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, తులం బంగారం హామీని నిలబెట్టుకోవాలని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాదయ్య తిరుపతి రెడ్డి రాము యాదవ్ అక్యాశీ రఘు రాజేష్ యాదవ్ కార్మిక విభాగం అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్ జహీర్ ఖాన్ సరికొండ దుర్గేష్ అశోక్ కుమార్ చిరంజీవి రవీందర్ యాదవ్ అరుణ రెడ్డి సరితా మహేష్ సుగుణమ్మ ప్రసన్న మంజుల పద్మ పుష్ప భాగ్యమ్మ పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు హిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు ?

## ప్రజల సమస్యలు పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం ఉద్దేశం.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారిని శారదా దేవి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (136) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి శారద దేవికి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ శారద దేవి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ--60, ఇతర శాఖలు -76, మొత్తం దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ కి ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ11 కోట్ల పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల సంక్షేమ హాస్టల్స్ మెస్ ఛార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో సుమారు 50 లక్షల మంది విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం వల్ల ఉన్నత విద్యకు దూరం కావడం జరుగుతుంది. బహుజన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేద బిడ్డలు ఎంతోమంది ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 2020 .2021 సంవత్సరాల నుండి ఇప్పటివరకు విడుదల కాకపోవడం వలన విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది. కావున రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ బకాయిలు వెంటనే విడుదల చేసి విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేందుకు దోహదపడాలని కోరుచున్నాము అన్నారు.ఇంటర్ చదువుకున్న విద్యార్థులకు ఎప్పటినుండో 5000 స్కాలర్షిప్స్ ఇస్తున్నారు దానిని పదివేల రూపాయలకు ఇచ్చే విధంగా పెంచాలి ఎంబీఏ ఎంఎస్సీ విద్యార్థులకు ఎలా అయితే పూర్తి ఫీజును చెల్లిస్తున్నారు అదేవిధంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు ఎమ్మెస్సీ ఏం కం .ఎంఏ. త్రైతా పీజీ కోర్సులకు ప్రభుత్వమే పూర్తి ఫీజు చెల్లించాలి యూనివర్సిటీలో సెల్ ఫైనాన్స్ కోర్సుల్లో చదివి విద్యార్థులకు పూర్తి ఫీజును ప్రభుత్వం చెల్లించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ నాయక్ సుమిత్ రత్నం రాష్ట కమిటీ సభ్యులు పేరెజి సోల్మన్ రాజ్ సల్మాన్ వంటపాక నగేష్ బోడ్డు గణేష్ పోలే నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజల సౌకర్యార్థం మేరకే లిటిల్ కార్డు డోర్ డెలివరీ యాప్.

### ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి.

### నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.పట్టణ ప్రజల సౌకర్యార్థం మేరకే లిటిల్ కార్ట్ డోర్ డెలివరీ యాప్ ను ప్రారంభించారని, ప్రజలందరూ పాల్గొని వ్యాపారం ప్రారంభించిన వారిని ఆశీర్వదించాలని నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి కోరారు. నల్లగొండ పట్టణం ముసంపల్లి




రోడ్డు లోని ధరణి హోమ్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన యాప్ ను ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు కావలసిన వస్తువులు సామాగ్రి అన్ని రకాల వస్తువులను ప్రజలకు సకాలంలో అందించడం కోసం ఈ యాప్ను ప్రారంభించడం అభినందించారు. లిటిల్ కార్ట్ డోర్ డెలివరీ ఆఫ్ సీఈఓ మేకల సతీష్ రెడ్డి మాట్లాడుతూ 10 నిమిషాల్లో ఫాస్ట్ డెలివరీ యాప్ ద్వారా అందిస్తామన్నారు. ఉదయం 8 గంటలనుండి మిడ్ నైట్ వరకు సేవలు అందుబాటులో ఉంచుతామన్నారు. వీటి కాలనీ సూర్యాపేట ప్రాంతాల్లో ఈ యాప్ను కొనసాగిస్తామన్నారు. దీని ద్వారా అనిరుద్యోగులకు సైతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా దీన్ని విస్తరిస్తామన్నారు. ప్రజలకు కావలసిన అన్ని రకాల వస్తువులు పూజ సామాగ్రి గృహప్రవేశ డెకరేషన్ నిత్యవసర వస్తువులు స్టేషనరీ నూడిల్స్ ప్రజలకు కావలసిన అన్ని రకాల అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోపరేటర్ స్వాతి, మేనేజర్ పోరెడ్డి ప్రమోద్ రెడ్డి , మర్రి నాగార్జున రెడ్డి , అలుగువెల్లి సత్యనారాయణ, సౌజన్య సృజన జానకి స్వాతి ఝాన్సీ దుర్గా విజయ సత్యరాణి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి నిర్వహణ... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మం : ఆగస్టు 18: లోకల్ గైడ్:నేడు (ఆగస్టు 18న) ఉదయం 9.00 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమం నిర్వహించి, వారి విగ్రహానికి పుష్పమాలంకరణ చేయడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సర్వాయి పాపన్న ఆశయాలే బహుజనుల ఆత్మగౌరవానికి మార్గదర్శకం

### ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ఘన నివాళి



ఖమ్మం , ఆగస్టు 18 (లోకల్ గైడ్ ) : బహుజన వీరయోధుడు, మొఘల్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు బావుటా ఎగరేసిన విప్లవమూర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ఘనంగా నివాళు లర్పించారు. సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించిన పాపన్న.. సమాజంలో నెలకొన్న అన్యాయాలు, అసమానతలను ఎదిరించి స్వయంశక్తితో సైన్యాన్ని నిర్మించిన మహా ధీరుడని పేర్కొన్నారు.మొఘల్ సామ్రాజ్య దౌర్జన్యాలకు ఎదురొడ్డి ఖిలాషాపూర్ కోటను నిర్మించి, గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన తెలంగాణ వీరుడు సర్వాయి పాపన్న అని గుర్తుచేశారు. అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి సమసమాజ స్థాపన కోసం ప్రజాపాలన అందించేందుకు కృషి చేసిన గొప్ప దార్శనికుడని ప్రశంసించారు.కులమతాలకు అతీతంగా పేదలు, పీడిత వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించేందుకు పాపన్న చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. బహుజనుల హక్కులు, ఆత్మగౌరవం కోసం ప్రాణాలర్పించిన సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు.పాపన్న చూపిన పోరాట మార్గం నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో అణగారిన వర్గాల హక్కుల సాధనకు మార్గదర్శకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. సర్వాయి పాపన్న ఆశయాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పేదలు, బహుజనుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు.నేటి యువత సర్వాయి పాపన్న ధైర్యసాహసాలు, నాయకత్వ పటిమను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో నెలకొన్న అసమానతలపై ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడాలని పిలుపునిచ్చారు. పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం ద్వారా ఆయన చేసిన త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సర్వాయి పాపన్న ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని నూతి సత్యనారాయణ గౌడ్ కోరారు. సర్వాయి పాపన్న స్మృతిని చిరస్థాయిగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## సర్దార్ పాపన్నకు ఘన నివాళి



నారాయణపేట ఆగస్టు 18:సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి సందర్భంగా మంగళవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాపన్న జయంతి ఉత్సాహాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సర్వాయి పాపన్న ఆత్మగౌరవ అభిమానం కోసం వీరోచిత పోరాటం చేశారని ఆయన చరిత్ర స్ఫూర్తిదాయకం అని అన్నారు.పాపన్న ఒక్క గౌడ కుల నాయకుడు కాదని అందుకోసం జీవించి అంద రివాడిగా కీర్తి ప్రతిష్టలు పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో నారాయ ణపేట గీత కార్మిక సంఘం నాయకులురఘురామయ్య గౌడ్,శ్యామ్ సుందర్ గౌడ్, గుర్నాథ్ గౌడ్, ముడుమాల అశోక్ గౌడ్, ఉట్కూరు జగ దీష్ గౌడ్ ఎక్లాస్పూర్ సర్పం చ్ చంద్రశేఖర్ గౌడ్ , భరత్ కుమార్ గౌడ్ లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట మార్కెట్ చైర్మెన్ శివారెడ్డి



నారాయణపేట ఆగస్టు 18:రాష్ట్రంలో సి ఎం.రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం నారాయణ పేట మండలంలోని తిర్మలాపూర్,అభంగాపూర్, బోయిన్ పల్లి, శేర్నపల్లి గ్రామాలలో మహిళా సమైక్య భవనాలకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు.మహిళా సంఘాల సభ్యులు ఎక్కడో కూర్చొని ఇబ్బందులు పడకుండా సంఘాల కోసం సమైక్య భవనాలు నిర్మించాలని ఆదిశగా ప్రభుత్వం కృషి చేస్తూ ఈ రోజు భూమి పూజ చేయ డం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత పి ఏ మాధవ్ రెడ్డి, ఎంపీడీఓ విజయ, ఆయా గ్రామాల సర్పంచులు , ముఖ్య నాయకులు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## గురుకుల,డిగ్రీ కళాశాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి;కలెక్టర్



నారాయణపేట ఆగస్టు 18: మద్దూరు మండల కేంద్రం లోని చింతల్ దిన్నె మార్గం లో రూ.30 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళ వారం పరిశీలించారు.ఈ సందర్భంగా అకాడమిక్ బ్లాక్, డైనింగ్ హాల్, ప్రిన్సిపాల్ క్వార్టర్స్, టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలకు వచ్చే ప్రధాన రహదారి విస్తరణ పనులపై మున్సిపల్ కమిషనర్‌ను అడిగి తెలు సుకున్నారు.నిర్ణీత గడువు ప్రకారం నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిబం ధనల ప్రకారం నవంబర్ నెలాఖరులోగా పనులు పూర్తి చేయాల్సి ఉందని, వచ్చే మార్చి నాటికి పాఠ శాల నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయా లని సూచించారు. అనంత రం మద్దూరు పట్టణ సమీ పంలో ఐదు ఎకరాల విస్తీ ర్ణంలో రూ.6.10 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్, టాయి లెట్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించి, సెకండ్ ఫ్లోర్ స్లాబ్, ప్రహరీ నిర్మాణ పనులను త్వరి తగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తరగతి గదుల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయా లని అధికారులకు సూచిం చారు.కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 4 లక్షల ఎల్ఓసీ అందజే సిన మంత్రి వాకిటి శ్రీహరి



నారాయణపేట ఆగస్టు 18:మక్తల్ మండలం పసుపుల గ్రామానికి చెందిన కుమారి అశ్విని హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స తీసు కుంటుండగా వైద్య చికిత్స కోసం రూ.4 లక్షల విలువై న ఎల్ఓసీని మంగళవారం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అందజేశారు.పేద, మధ్య తరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో అండగా నిలుస్తోన్న మంత్రి వాకిటి శ్రీహరికి,రాష్ట్ర ప్రభుత్వానికి అశ్విని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్దార్ పాపన్న జీవితం ఆదర్శనీయం గవినోళ్ల శ్రీనివాస్



నారాయణపేట ఆగస్టు 18:సర్దార్ సర్వాయి పాప న్న గౌడ్ జీవితం ఆదర్శనీ యమని నారాయణపేట జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షు డు గవినోళ్ల శ్రీనివాస్ అన్నారు.పాపన్న జయంతి సందర్భంగా దామరగిద్ద మండలం బాపన్ పల్లి లో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు.సర్దార్ సామాజిక సమానత్వానికి ప్రాధాన్యత ఇచ్చిన నాయ కుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆయన వీరత్వం, పరిపాల నా దక్షత, ప్రజలతో మమేక మైన నాయకత్వం నేటి తరానికి కూడా స్ఫూర్తిదా యకమని తెలిపారు.పాపన్నగౌడ్ చరిత్రను తరతరాలకు అందించ డంలో తెలంగాణ జానపద కళాకారులు, ప్రజా గాయకులు, గ్రామీణ కళాకారులు కీలక పాత్ర పోషించారని అన్నారు.పాపన్నగౌడ్ నిర్మించిన కోటలు, ఆయన సైనిక వ్యూహాలు, ప్రజలను సమీకరించిన విధానం, స్వయం పాలన కోసం చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో ప్రత్యేక అధ్యాయ మని అన్నారు. ఆయనను కేవలం ఒక కులానికి చెందిన నాయకుడిగా కాకుండా అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజా వీరుడిగా, బహుజన సమాజానికి స్ఫూర్తినిచ్చిన చారిత్రక నాయకుడిగా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.పాపన్నగౌడ్ ఆశయాలైన ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం, ప్రజా సంక్షేమం, అణచివేత వ్యతిరేకంగా పోరాటం వంటి విలువలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని గవినోళ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకులు రంగయ్య గౌడ్, మైపాల్ గౌడ్, వై. సంతోష్, వై. రాములు, చిన్న నల్ల మాణిక్యప్ప, గ్రామ యువ కులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని కూల్చడం... ప్రజాస్వామ్య స్ఫూర్తిని కూల్చడమే

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత విగ్రహాన్ని తొలగించడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాంనాగిశెట్టి పద్మ-ప్రసాద్మాజీ కౌన్సిలర్,10వ వార్డు,నర్సంపేట మున్సిపాలిటీబీఆర్ఎస్ పార్టీ.



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఆగస్టు18(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ ఉద్యమంలో ప్రజల పక్షాన నిలబడి, ఉద్యమ స్ఫూర్తిని నర్సంపేట గడ్డ నుంచి ఓరుగల్లు వరకు చాటిన మాజీ ఎమ్మెల్యే, ఉద్యమ ప్రజానాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు అన్నారు.అలాంటి మహానేత జ్ఞాపకార్థం ప్రజల అభిమానంతో ప్రతిష్టించిన పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని అర్ధరాత్రి వేళ అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి తొలగించడం అత్యంత దుర్మార్గమైన, అప్రజాస్వామిక చర్య అన్నారు.ఒక ఉద్యమ నాయకుడి విగ్రహాన్ని కూల్చడం అంటే కేవలం ఒక విగ్రహాన్ని కూల్చడం కాదు...ప్రజల అభిమానాన్ని కూల్చడం.ప్రజల ఆత్మగౌరవాన్ని కూల్చడం.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కూల్చే ప్రయత్నం.అంతిమంగా ప్రజాస్వామ్య విలువలను కూల్చడమే!పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక వ్యక్తి మాత్రమే కాదు -- ఒక ఉద్యమ స్ఫూర్తి. ఒక ప్రజా ఉద్యమ చరిత్ర. వేలాది మంది కార్యకర్తలకు ఆత్మవిశ్వాసం. నర్సంపేట ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రజానాయకుడు.విగ్రహాన్ని తొలగిస్తే ఆయన చరిత్రను తొలగించగలమని ఎవరైనా భావిస్తే అది వారి భ్రమ మాత్రమేనని అన్నారు.విగ్రహాన్ని తొలగించగలరు...కానీ ప్రజల గుండెల్లో ఉన్న పెద్ది ని తొలగించలేరు!విగ్రహాన్ని కూల్చగలరు...కానీ ఆయన ఆశయాలను కూల్చలేరు!చరిత్రను చెరిపేయాలని ప్రయత్నించవచ్చు...కానీ ప్రజల జ్ఞాపకాల నుంచి ఆయనను చెరిపేయడం ఎవరి తరం కాదు అన్నారు!అధికారం శాశ్వతం కాదు. పదవులు శాశ్వతం కాదు. ప్రజల అభిమానం, ప్రజా నాయకుల చరిత్ర మాత్రమే శాశ్వితంగా నిలుస్తుంది అన్నారు.అందుకే ఈ అప్రజాస్వామిక చర్యను బీఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం.ప్రజల మనోభావాలను గౌరవించాలి ప్రజల ఆత్మగౌరవంతో చెలగాటం ఆడకూడదు ప్రజాస్వామ్య పద్ధతుల్లో, శాంతియుతంగా మా పోరాటాన్ని కొనసాగిస్తాం అని తెలిపారు.పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించే వరకు ప్రజల తరఫున మా పోరాటం కొనసాగుతుంది.అమర్ రహే -పెద్ది సుదర్శన్ రెడ్డి.జోహార్ -పెద్ది సుదర్శన్ రెడ్డి. జై పెద్ది సుదర్శన్ రెడ్డి!ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఉద్యమప్రజానాయకుడు -పెద్ది సుదర్శన్ రెడ్డి అని తెలియజేశారు...

## ప్రజా పాలన కాదు ప్రతికార పాలన మాజీ ఎమ్మెల్యే ధ్యాసం వినయ్ భాస్కర్...వెల్లడి



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఆగస్టు18(లోకల్ గైడ్ న్యూస్):మెడికల్ కాలేజ్ ముందు తెలంగాణ ఉద్యమకారులు, పెద్ది సుదర్శన్ రెడ్డి అభిమానులు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే ఓర్వలేక అధికారులతో రాత్రికి రాత్రి కూలగొట్టించారు.నిరసన తెలియజేస్తుంటే ఎక్కడికి అక్కడ నిర్బంధిస్తున్నారు. ఒకప్పుడు నక్సలైట్లను ఇంటరాగేషన్ చేసినట్టు ఇప్పుడు బి ఆర్ ఎస్ నాయకులను చేస్తున్నారు.ఉద్యమ నేత కేసీఆర్ పిలుపుమేరకు ఉద్యమాలు చేశాం. ఏదేమైనా పాటికే ప్రజల సమస్యలపై ఉద్యమం చేస్తాం. పెద్ద సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేయవచ్చు కానీ ప్రజల మనసుల నుండి ఆయనను దూరం చేయలేరు. ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం ... పెన్షన్ ఇస్తామని మాయ మాటలు చెబుతున్నారు. ప్రతిపక్షాల పైన ప్రతీకార చర్యగా అరెస్టు చేసి దూర ప్రాంతాలకు తీసుకువస్తున్నారు.కాంగ్రెస్ నాయకులు జాగ్రత్త నిర్బంధాలతో మమ్మల్ని ఆపలేరని వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే ధ్యాసం వినయ్ భాస్కర్ ఆరోపించారు.

## కారేపల్లిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు

గౌడ్ సంఘం అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన నివాళులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి :ఆగస్టు 18 ( లోకల్ గైడ్ ) : అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరయోధుడు, మొఘల్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు బావుటా ఎగురవేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను కారేపల్లి మండల గౌడ్ సంఘం అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కారేపల్లి మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి నాయకులు, గౌడ్ సంఘం ప్రతినిధులు, అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాపన్న గౌడ్ సేవలను, ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పోలగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు. మొఘల్ నిరంకుశ పాలనను ఎదిరించి ప్రజల కోసం పోరాడిన ఆయన ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత కృషి చేయాలని, సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, పాపన్న గౌడ్ అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

## పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్,ఆపే కుట్రను సహించం: జోగు రామన్న.

కోర్టు పరిణామాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి.. పేదల పక్షాన



అదిలాబాద్ జిల్లా లోకల్ గైడ్ ఆగస్టు 18ఆదిలాబాద్: పేదింటి ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి కారణాలతోనైనా నిలిపివేయడం దారుణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు జోగు రామన్న మండిపడ్డారు. మంగళవారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి జోగు రామన్న గారి ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని దాదాపు 3000 మంది మహిళలతో పాటు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు . జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు బయట నుంచి నిరసన వ్యక్తం చేస్తూ కలెక్టరేట్ రోడ్డు మార్గాన్ని దిగ్బంధించారు. వాహనాలను నిలిపేశారు.. అనంతరం జోగు రామన్న గారు మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ ప్రజల్లో ఆర్థిక సంక్షోభాన్ని ప్రోత్సస్తుందని దుయ్యబట్టారు. హైడ్రా భూ కబ్జాలకు లాయర్లను పెట్టే కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఎత్తివేస్తుంటే మంచి లాయర్లను పెట్టకుండా చోద్యం చూస్తూ తప్పించుకునే విత్తనాలు చేస్తుందని మండిపడ్డారు..కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కేవలం ప్రభుత్వ పథకాలు మాత్రమే కాదని, పేద కుటుంబాల్లో ఆడబిడ్డ పెళ్లి సమయంలో అండగా నిలిచే సామాజిక భరోసా అనిజోగు రామన్న అన్నారు. పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకాలను ప్రవేశపెట్టి, దశలవారీగా ఆర్థిక సాయాన్ని పెంచిందని గుర్తుచేశారు.ప్రస్తుతం ఈ పథకాల అమలుపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు వెలువడిన నేపథ్యంలో పేద కుటుంబాల్లో ఆందోళన నెలకొందని జోగు రామన్న వేదన వ్యక్తం చేశారు..ప్రభుత్వం కోర్టులో తన వైఖరిని స్పష్టంగా వెల్లడించి, పథకాలు నిరాటంకంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు."కోర్టును సాకుగా చూపించి పేదల సంక్షేమాన్ని పక్కన పెట్టొద్దు"కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో పేద ఆడబిడ్డల వివాహానికి మరింత ఆర్థిక భరోసా కల్పిస్తామని హామీలు ఇచ్చిందని, ఇప్పుడు పథకం అమలుపై అనిశ్చితి ఏర్పడటానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని జోగు రామన్న అన్నారు.పథకానికి సంబంధించిన న్యాయపరమైన అంశాలను ప్రభుత్వం సమర్థవంతంగా కోర్టు ముందు వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాలను గౌరవిస్తూనే, పేదలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే తన న్యాయపరమైన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.పేదింటి ఆడబిడ్డ పెళ్లి తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో తీసుకొచ్చిన కల్యాణలక్ష్మి పథకాన్ని బలహీనపరిచే ఏ ప్రయత్నాన్నీ బీఆర్ఎస్ సహించదని స్పష్టం చేశారు.అవసరమైతే పేద కుటుంబాలు, మహిళల తరఫున ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని జోగు రామన్న హెచ్చరించారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కొనసాగి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రయోజనం అందే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. పేద మహిళలకు అండగా ఉండే మహోన్నత పథకాన్ని కనుమరుగు చేసే యత్నం చేస్తే పేదల పక్షం బి ఆర్ఎస్ పార్టీ నిరసన పోరాట కార్యక్రమాలను చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచేందుకు సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, ఇజగిరి నారాయణ, సాజితోద్దీన్ యూనిస్ అక్బాని, స్వరూప రాణి, బోడగం మమత,పర్వీన్,గంగ్రత్ రమేష్, సేవ్వా జగదీష్,వెనుగంటి ప్రకాష్, ఆత్రం వెంకటేష్, సలీమ్,అంజలి అనిల్,ఎతీ గౌష్,అన్నెలా వసంత్, ధర్మపాల్, బట్టు సతీష్, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల రహిత జిల్లాగా సిద్దిపేటను తీర్చిదిద్దాలి: కలెక్టర్ కె. హైమావతి

అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పనిచేయాలి

బాల్య వివాహాల సమాచారం అందిన వెంటనే సత్వర చర్యలు

పాఠశాలల్లో బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన కల్పించాలి




సిద్దిపేట, ఆగస్టు 18(లోకల్ గైడ్): సిద్దిపేట జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి పిలుపునిచ్చారు.మంగళవారం ఐడీఓసీలోని సమావేశ మందిరంలో బాల్య వివాహాల నిరోధక చట్టం--2006 అమలుపై సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన జిల్లా స్థాయి కన్వర్జెన్సీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందితే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా సర్పంచులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఫంక్షన్ హాళ్లు, దేవాలయాల్లో వివాహాల సందర్భంగా వధూవరుల వయస్సుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించేలా చర్యలు చేపట్టాలని డీపీఓను ఆదేశించారు.గ్రామ స్థాయిలో బాల్య వివాహాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీపీలు, సర్పంచులు సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలల్లో విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కాకపోతే, వారు పాఠశాలకు ఎందుకు రావడం లేదనే విషయాన్ని ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని డీఈఓకు సూచించారు. బాల్య వివాహాలకు ఆర్థిక సమస్యలు కూడా కారణమవుతున్నందున, సంబంధిత శాఖలు కుటుంబాలకు ఉపాధి, ఆర్థిక ప్రయోజనాలు అందించే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.గ్రామ స్థాయిలో బాల్య వివాహాల నిరోధక కమిటీల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించాలని సూచించారు.



మంగళ, గురువారాల్లో నిర్వహించే శానిటేషన్ డ్రైవ్‌లలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రతి పాఠశాలలో బాల్య వివాహాల నిరోధక చట్టం--2006తో పాటు పిల్లల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.రిసోర్స్ పర్సన్ అందె వెంకటేశ్వర్లు బాల్య వివాహాల నిరోధక చట్టం--2006పై అధికారులకు సవివరంగా అవగాహన కల్పించారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనపై రూపొందించిన వాయిస్ ఓవర్, వాల్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అధికారులు, సిబ్బందితో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రమేష్, డీఆర్వో నాగరాజమ్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ధనరాజ్, జిల్లా సంక్షేమ అధికారి శారద, డీపీఓ రవీందర్, రిసోర్స్ పర్సన్ అందె వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వం కోసం సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం.

బడుగు--బలహీన వర్గాల హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ) సామాజిక సమానత్వం, బడుగు--బలహీన వర్గాల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి పిలుపునిచ్చారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆమె సూచించారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, హక్కులు లభించేలా కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.సర్వాయి పాపన్న గౌడ్ జీవితం, ఆయన ఆశయాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని పేర్కొంటూ, ఆయన చూపిన ధైర్యం, సామాజిక స్పృహ, సమానత్వ భావనలను నేటి తరానికి చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో సామరస్యం, సోదరభావం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి కేషరామ్, తెలంగాణ రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మన్ గొరిగే మల్లేష్ యాదవ్, టీపీసీసీ కార్యదర్శి శివకుమార్, కాంగ్రెస్ నాయకులు మంగమ్మ, రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బండ ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి రవి గౌడ్, కసర మౌని కృష్ణ యాదవ్, శ్యామ శంకర్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ సుధాకర్ గౌడ్, శ్రీశైలం గౌడ్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు

ముఖ్య అతిథులుగా తల్లోజు ఆచారి, పత్య నాయక్, చుక్క అల్లాజి గౌడ్



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 18:రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని కంఠమేశ్వర గుట్టపై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం నాయకులు, కుల పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జాతీయ నాయకులు, మాజీ ఓబీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ గడ్డపై సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వీరుడని కొనియాడారు. అణగారిన వర్గాల ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపి, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన పాపన్న గౌడ్ చరిత్రను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి, ధైర్యం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.కల్వకుర్తి తాలూకా గౌడ సంఘం అధ్యక్షుడు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు చుక్క అల్లాజి గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించుకోవడం గౌడ సమాజానికి గర్వకారణమన్నారు. పాపన్న గౌడ్ చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గౌడ సమాజం ఐక్యంగా ఉండి విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు కంఠమేశ్వర గుట్టపై ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువత విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గౌడ సమాజ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, మోక్తాల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివలింగం, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు పూసల సత్యం, గౌడ సంఘం మండల నాయకులు ఎంగాలి ప్రసాద్, సురేష్ నాయక్, డి. మహేష్, గంగ రవి గౌడ్, గజ్జ వెంకటయ్య గౌడ్, పాపన్న యూత్ ప్రెసిడెంట్ రాఘవేందర్ గౌడ్, నరేష్, నిరంజన్, నరసింహ, బాలకృష్ణ, అల్లాజి, సతీష్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు, గౌడ సంఘం కుల పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక ఐక్యత, ఆత్మగౌరవం, సమాజ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు

## వైద్యసేవల కోసం ఆసుపత్రికి వచ్చే వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించండి - రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): వైద్యసేవల కోసం ఆసుపత్రికి వచ్చే వ్యాధి గ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి అన్నారు. మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వైద్య కేంద్రంలోని వైద్య సేవలు, రోగుల నమోదు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, ల్యాబొరేటరీ సేవలు, శుభ్రత, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, మందులు, వివిధ ఆరోగ్య కార్యక్రమాల ప్రయోజనాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రోగులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్యం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, అవసరమైన మందుల నిల్వ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ సూచించారు.జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవల నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య సిబ్బంది సేవలు అందించాలని సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి

### హైస్కూల్, జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించాలి

### ప్రజావాణిలో సీపీఐ(ఎం) వినతి




ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగస్టు 17 (లోకల్ గైడ్) : ఏజెన్సీ మండలమైన కారేపల్లిలో ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, రవాణా, మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సీపీఐ(ఎం) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె. నరేంద్ర మాట్లాడుతూ కారేపల్లి మండలంలో 41 గ్రామపంచాయతీలు, 86 శివారు గ్రామాలు, సుమారు 70 వేల జనాభా ఉందని తెలిపారు. ఇంత పెద్ద జనాభా ఉన్న మండలానికి అనుగుణంగా విద్య, వైద్యం, రవాణా తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. 50 పడకల ఆసుపత్రిగా మార్చాలిమండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేసి 50 పడకల ఆసుపత్రిగా మార్చాలని డిమాండ్ చేశారు. దీంతో మండలంలోని గిరిజనులు, పేదలు, మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అదేవిధంగా మండలంలోని మరో ప్రాంతంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న మహిళా వైద్యురాలు, ఫార్మసిస్ట్, సూపర్‌వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వైద్య సిబ్బంది కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అత్యవసర వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. విద్యాసంస్థలకు ప్రహరీ గోడలు నిర్మించాలిమండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. విద్యార్థుల భద్రతతో పాటు విద్యాసంస్థల ఆస్తుల పరిరక్షణకు ప్రహరీ గోడ ఎంతో అవసరమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన వంట షెడ్లను నిర్మించాలని కోరారు. అలాగే ఎస్సీ, బీసీ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న హాస్టళ్లకు సొంత భవనాలు మంజూరు చేసి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అసంపూర్తి రోడ్డు పనులు పూర్తి చేయాలిమాణిక్యారం నుంచి మోట్లగూడెం వరకు మెటల్ వేసి అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. రహదారి పూర్తికాకపోవడంతో ప్రజలు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. మండల ప్రజల సమస్యలను ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని, ప్రజావాణిలో అందజేసిన వినతిపత్రంలోని డిమాండ్లపై సంబంధిత అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వజ్జా మారావు, కొండబోయిన ఉమావతి, యనమనగండ్ల రవి, ముండ్ల ఏకాంబరం, కేసగాని ఉపేందర్, రేగళ్ల మంగయ్య, గంగా ధరణి, ఉపేందర్, భాగ వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.. విద్యార్థులతో ముఖాముఖి

### చదువుతోనే పేదరికంపై విజయం.. క్రమశిక్షణతో లక్ష్య సాధన

### విద్యార్థుల భోజన నాణ్యతలో రాజీ వద్దు : కలెక్టర్ దివాకర టీఎస్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగస్టు 18 ( లోకల్ గైడ్ ) : కారేపల్లి మండలం రేలకాయలపల్లిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందస్తు సమాచారం లేకుండా పాఠశాలను సందర్శించిన కలెక్టర్.. పాఠశాలలోని విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, వంటశాల నిర్వహణ, భోజన నాణ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన తీరును పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి చదువు, లక్ష్యాలు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. చదువుతోనే పేదరికంపై విజయం సాధించవచ్చని, క్రమశిక్షణతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని కలెక్టర్ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం పాఠశాల వంటశాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు తయారు చేస్తున్న ఆహార పదార్థాలు, వంటశాల పరిశుభ్రత, భోజన నాణ్యత, మెనూ అమలు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్‌కు స్పష్టం చేశారు. నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పాఠశాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ప్రిన్సిపాల్పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్ పాఠశాలకు సంబంధించిన పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. చీమలపాడు నుంచి పాఠశాల వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, చీమలపాడు నుంచి నడిచే బస్సు సర్వీసును పాఠశాల వరకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడంతో పాటు విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ద్వారా కోరారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో పాఠశాల సిబ్బందిలో అప్రమత్తత నెలకొంది. విద్యార్థుల విద్య, సంక్షేమం, భద్రత, ఆహార నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఆర్ఐ జగదీశ్, వివిధ శాఖల అధికారులు, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు బీఆర్ఎస్ నాయకుల ఘన నివాళి

### బహుజనుల ఆత్మగౌరవం, ధీరత్వానికి పాపన్న గౌడ్ ప్రతీక: బీఆర్ఎస్ నాయకులు



సిద్దిపేట ఆగస్ట్ 18 (లోకల్ గైడ్): తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం, కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర ఓబీసీ ఎగ్జిక్యూటీవ్ సభ్యుడు పల్లా బుచ్చయ్య నియామా కం



ములుగు జిల్లా ఏటూరునాగారం: లోకల్ గైడ్ ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం గూర్రేవుల గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు




పల్లా బుచ్చయ్యను బీజేపీ రాష్ట్ర ఓబీసీ ఎగ్జిక్యూటీవ్ సభ్యుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్‌గౌడ్ అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆదేశాల మేరకు పల్లా బుచ్చయ్యను నియమించడం జరిగింది. నా ఎన్నికకు సహకరించిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, మాజీ ఎంపీ సీతారామ్‌నాయక్, ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాంతోపాటు జిల్లా కమిటీకి పల్లా బుచ్చయ్య కృతజ్ఞతలు తెలిపారు. నా పై ఉన్న నమ్మకంతో ఈ పదవీ ఇచ్చినందుకు బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేస్తానని బుచ్చయ్య అన్నారు. బుచ్చయ్య గతంలో టీడీపీలో 20 సంవత్సరాల పాటు క్రియశీలకంగా పనిచేసి ఏటూరునాగారం ఎంపీపీగా పనిచేశారు. ఆ తర్వాత తెలంగాణ ఉద్యమం నేపథ్యంలో బీఆర్ఎస్‌లో చేరి కీలకంగా వ్యహరించి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేయడంతోపాటు ములగు, భూపాలపల్లి జిల్లా రైతు బంధు సమితి చైర్మన్‌గా పనిచేశారు. ఈయన ఈ పదవీ ఇవ్వడంతో బీజేపీ వర్గాల్లో ఆనందం వ్యక్తం చేశారు.

# సర్దార్ పాపన్న జీవితం ఆదర్శనీయం గావినోళ్ల శ్రీనివాస్



నారాయణపేట ఆగస్టు 18:సర్దార్ సర్వాయి పాప న్న గౌడ్ జీవితం ఆదర్శనీ యమని నారాయణపేట జిల్లా టి ఆర్ ఎస్ అధ్యక్షు డు గవినోళ్ల శ్రీనివాస్ అన్నారు. పాపన్న జయంతి సందర్భంగా దామరిగిద్ద మండలం బాపన్ పల్లిలో టి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. సర్దార్ సామాజిక సమానత్వానికి ప్రాధాన్యత ఇచ్చిన నాయ కుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆయన వీరత్వం, పరిపాల నా దక్షత, ప్రజలతో మమేక మైన నాయకత్వం నేటి తరానికి కూడా స్ఫూర్తిదా యకమని తెలిపారు. పాపన్నగౌడ్ చరిత్రను తరతరాలకు అందించ డంలో తెలంగాణ జానపద కళాకారులు, ప్రజా గాయకులు, గ్రామీణ కళాకారులు కీలక పాత్ర పోషించారని అన్నారు. పాపన్నగౌడ్ నిర్మించిన కోటలు, ఆయన సైనిక వ్యూహాలు, ప్రజలను సమీకరించిన విధానం, స్వయం పాలన కోసం చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో ప్రత్యేక అధ్యాయ మని అన్నారు. ఆయనను కేవలం ఒక కులానికి చెందిన నాయకుడిగా కాకుండా అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజా వీరుడిగా, బహుజన సమాజానికి స్ఫూర్తినిచ్చిన చారిత్రక నాయకుడిగా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పాపన్నగౌడ్ ఆశయాలైన ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం, ప్రజా సంక్షేమం, అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం వంటి విలువలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని గవినోళ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకులు రంగయ్య గౌడ్, మైపాల్ గౌడ్, వై. సంతోష్, వై. రాములు, చిన్న నల్ల మాణిక్యప్ప, గ్రామ యువ కులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టి సి ఎస్ సహకారంతో లయన్స్ క్లబ్ 'అన్నదానం'




నారాయణపేట, ఆగస్టు 17 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయ ణపేట ఆధ్వర్యం లో ఏడాది పాటు నిర్వహి స్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా నారాయణపేట టి సి ఎస్ సహకారంతో నారాయణపే ట పట్టణంలోని సత్యనారా యణ చౌరస్తా లో 49 వ రోజు బాటసా రులకు లయ న్స్ క్లబ్ అధ్య క్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో 350 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా టి సి ఎస్ సభ్యులు వారు మాట్లాడుతూ పట్టణానికి వివిధ పనుల కోసం వచ్చిన వారికి, పేదల ఆకలి తీర్చ డం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం దిగ్విజయంగా సాగాలని అందుకు తన వంతు సహకారం అందిస్తా నని అన్నారు. ఈ సంద ర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షు డు రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి అండ గా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తూ, లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయ ణభటాడ్, భీమ్ చందర్ గౌడ్, ఆంజనేయులు, చక్రవర్తి, కృష్ణమూర్తి, కన్నా జగదీష్, శ్రీనివాస్ లాహో టి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండారంలో మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

### బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం.. ధైర్యంగా ఉండాలని సూచించిన మాజీ ఎమ్మెల్యే



బెజ్జంకి ఆగస్ట్ 18(లోకల్ గైడ్): బెజ్జంకి మండలం గుండారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఎలుగుమెట్ల లక్ష్మి, శాన బాగయ్య, గౌరవేని రాజవ్వ కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆప్తులను కోల్పోయిన కుటుంబాల బాధను పంచుకున్న రసమయి బాలకిషన్.. విషాద సమయంలో ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ బాధను తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ భాగస్వామిగా ఉంటూ, ఆపద సమయంలో అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తానని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలతో తనకున్న అనుబంధాన్ని చాటుకుంటూ బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, గుండారం సర్పంచ్ తాళ్ల భీమయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కత్తి అంజయ్య, మాజీ ఎంపీటీసీ గురువారెడ్డి, ఎలుక దేవయ్య, బొమ్మకంటి రామలింగారెడ్డి, శాన రమేష్, పోతుల హరీష్, సూరం శ్రీకాంత్, కుటుంబ సభ్యులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ పంపిణీ

### క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి: బక్కి వెంకటయ్య



అక్బర్ పేట భూంపల్లి:రుద్రారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చేతుల మీదుగా స్పోర్ట్స్ యూనిఫామ్స్ పంపిణీ చేశారు. స్థానిక పాఠశాల చంద్రారెడ్డి స్నేహితులు సంజీవరెడ్డి, మహేందర్ రెడ్డి, బూర శ్రీకాంత్, అమర్, అజయ్ సహకారంతో ఈ యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడం ఎంతో ముఖ్యమన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం, సౌకర్యాలు కల్పిస్తే వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అవసరమైన సమయంలో తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని బక్కి వెంకటయ్య తెలిపారు. విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందించినందుకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈదారి చంద్రకళ కనకయ్య, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ పోతారం మురళి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పడాల రాజు, ప్రభాకర్, రావు, నేరెళ్ల నవీన్, పత్తి నరసింహులు, కటికే రాజు, పార బాలరాజు, షేరీ శేఖర్, పిట్ల లక్ష్మీ నరసయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాన్ని ఏటూరునాగారం తరలించడం పై ఆగ్రహం వ్యక్తం చేసిన... ఏ ఎన్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్..

### - ఏఐ యుగం లో కూడా అడవి బిడ్డలకు అందని నాణ్యమైన విద్య...



వాజేడు, లోకల్ గైడ్ ప్రతినిధి :-వాజేడు మండల కేంద్రంలో ఏ ఎన్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు మోడెం నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా హాజరైన అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్ మాట్లాడుతూ వాజేడు వెంకటాపురం మండలాలు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైనప్పటికీ ఒక్క గురుకుల కళాశాల కూడా లేదని ప్రభుత్వాలతో మొరపెట్టుకుంటే ఒక ట్రైబల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాల మంజూరు చేయడం జరిగినదని అన్నారు . కానీ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాలకు భవనాలు కట్టకుండా ప్రభుత్వం కాలయాపన చేసిందని సాగర్ ఆరోపించారు. ఈ ప్రభుత్వం ఆదివాసి పిల్లలకు విద్యను దూరం చేయలానే కుట్రలో భాగంగానే జరిగిందని విమర్శించారు. ఐటిడిఏ పి ఓ ఏజెన్సీ విద్యను బలోపేతం చేసే దిశగా దృష్టి పెట్టక పోవడం కారణామగానే ఏటూరునాగారం గురుకులం తరలించారు అన్నారు. నేటి పాలక ప్రభుత్వం వాజేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గురుకుల కళాశాలను, విద్యార్థుల తల్లిదండ్రులతో మీటింగ్ ఏర్పాటు చేయకుండానే రాత్రికిరాత్రే పిల్లలను ఏటూరునాగారం తరలించడం జరిగినదని అన్నారు. దీనిని ఆదివాసి నవనిర్మాణ సేనా తీవ్రంగా ఖండిస్తోంది అన్నారు. గురుకుల కళాశాలను తిరిగి తీసుకు రావాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏటూరునాగారం లో ఇప్పటికే అన్నిరకాల విద్యావస్థలు ఉన్నప్పటికీ ఈ రెండు మండలాలకు సంబందించి గురుకుల కళాశాలను తరలించడం పట్ల తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేసారు. టెక్నాలజీ పెరిగి ప్రపంచం ఒక కుగ్రామం అయిందని, ఏఐ యుగం లో బ్రతుకుతున్న సమయంలో నాణ్యమైన విద్య కోసం వందల కిలోమీటర్లు వెళ్లాల్సి రావడం అన్యాయం అన్నారు. వేల కోట్ల గిరిజన సబ్ ప్లాన్ నిధులను వెచ్చించి నాలుగు ఏళ్ళు అవుతున్న పక్కా భవనం ఎందుకు కట్టలేదని అయన ప్రశ్నించారు. ఏజెన్సీ విద్య పైన నిజంగా ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే పక్కా భవనం కట్టేవారని అన్నారు. ఈ సమావేశంలో పాయం. విజయ్ కుమార్, తలడి ప్రసాద్ ,కణితి విజయ్ బొగ్గుల. దేవేందర్ పార్షిక. రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న స్ఫూర్తితో కల్లుగీత కార్మిక హక్కులకై పోరాడుదాం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. 16వ శతాబ్దం నాటి విప్లవ యోధుడు సర్దార్ పాపన్న స్ఫూర్తితో కలుగీత కార్మికుల హక్కుల రక్షణకై పోరాడుదామని లితెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 376 జయంతిని సుందరయ్య భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండవర్గ ప్రజలను ఏకం చేసి రాజులు భూస్వాములకు, దోపిడికి వ్యతిరేకంగా ఎదురొడ్డి తెల్లోడి పాలన మీద తిరుగుబాటు ప్రకటించి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులకు చరిత్రలో స్థానం దక్కడం సంతోషించదగ్గ విషయం. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న భూస్వాములు, దొరల గుత్తాధిపత్యాన్ని ఎదురించి తానే సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఏకంగా గోల్కొండ కోటనే ఏలిన ధీరుడిగా చరిత్రకెక్కిన ఒక బహుజన వీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. బహుజనులకే రాజ్యాధికారం దక్కాలని 17వ శతాబ్ధంలోనే గొంతెత్తి నినదించడమే కాదు..పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా జనగాం తాలూకాబెల్గాం గ్రామం 1650 ఆగస్టు 18న పుట్టిన పాపన్న... పాతికేండ్ల యవస్సులోనే విప్లవవీరునిగా మారాడు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను పోగొట్టుకొని అభ్యుదయ భావాలతో రెబలిస్టిక్ అప్రోచ్తో ఉండేవాడని చరిత్ర చెబుతోంది. అట్టడుగువర్గాల బానిస బతుకుల్లో వెలుగులు నింపేందుకు పోరాడిన యోధుడు పాపన్న స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల పెండింగ్ ఎక్స్‌గ్రేషియా నిధులు విడుదల చేయాలని కల్లుగీత తో పాటు నీరా అనుబంధ వృత్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు నిధులు కేటాయింప చేయడం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య హాలియా అధ్యక్షులు నర్సింగ్ సైదులు, కార్యదర్శి కాట్నం పరమేష్ ఉపాధ్యక్షులు కాసాని సత్తయ్య ,పొడిశెట్టి వీరయ్య, తండు శివశంకర్, దేవరకొండ లింగమయ్య, గుండు శీను కట్నం నవీన్ కప్పల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# మత్స్యకారుల సంక్షేమానికి కేంద్రం పెద్దపీట మత్స్యకారులకు గ్రూప్ ప్రమాద బీమా కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు



నారాయణపేట ఆగస్టు 18:కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి 4,21, 767 మంది నమోదిత మత్స్య కారులకు గ్రూప్ ప్రమాద బీమా పథకం అమలు చేయడానికి ఆమోదం తెలిపిందని తెలిపారు. మత్స్యకారు ల సంక్షేమం, జీవనోపాధి భద్రత, సామాజిక రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రమా దవశా త్తు మరణం లేదా శాశ్వత వైకల్యానికి గురైన మత్స్య కారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ గ్రూప్ ప్రమాద బీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలి పారు.2026–27 సంవత్స రంలో 18 నుంచి 70 సంవ త్సరాల వయస్సు గల 4, 21,767 మంది నమోదిత మత్స్యకారులు ఈ పథకం పరిధిలోకి వస్తారని వెల్లడిం చారు. ఒక్కో లబ్ధిదారునికి రూ.79.96 బీమా ప్రీమియం ఉండగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో ప్రీమియం భరిస్తాయని తెలిపారు.ఈ పథకంతో మత్స్య కారుల కు ఎంతో ఉపయోగం కలుగుతుందని అన్నారు. ఈ బీమా పథకం ద్వారాప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే 5 లక్షలు,శాశ్వత సంపూర్ణ వైకల్యానికి 5లక్ష లు,శాశ్వత పాక్షిక వైకల్యానికి 2.50 లక్షలు, ప్రమాదవశాత్తు ఆసుప త్రిలో చికిత్స పొంది తే గరిష్ఠంగారూ.25 వేల వరకు వైద్య సహాయం అందుతుందని తెలిపారు. ఈ పథకం 2026 జూన్ 1 నుంచి అమల్లోకి వచ్చే పాలసీ కాలంలో అర్హులైన ప్రతి నమోదిత మత్స్యకారుడికి నిరంతర బీమా రక్షణ అందేలా మత్స్యశాఖ అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు.

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది - డి ఈ ఓ వెంకటేశ్వర్లు.

మైలార్దేవ్ పల్లి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఇ ఓ వెంకటేశ్వర్లు.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని రంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. అదే విధంగా ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులు విద్యనభ్యశించి తమ భవిష్యత్ కు బంగారు బాటలు వేలుసుకోవాలని సూచించారు. మంగళవారం రాజేంద్ర నగర్ మండలంలోని మైలార్ దేవ్ పల్లి అలాగే జడ్పీఎచ్ఎస్ మైలార్దేవ్ పల్లి ప్రభుత్వ పాఠశాలను అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రైమరీలో 5 వ తరగతి విద్యార్థులను చదివించడంతో పాటు మ్యాథ్స్ చేయించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను సభినందిస్తూ, సరిగ్గా చదవని వారిని ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థులు సైతం ఉపాధ్యాయుల సపోర్ట్ తీసుకోని శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. అదే విధంగా పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లుగా చూసుకోవాలని ప్రధానోపాధ్యాయున్ని ఆదేశించారు. ఇంకా జిల్లా పరిషత్ స్కూల్ కు కూడా సందర్శించారు. హిందీ క్లాస్, సోషల్ క్లాస్ లను కూడా పరిశీలించారు. ప్రధానంగా విద్యార్థులకు అన్ని రకాలుగా చదవడం, రాయడం రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ శంకర్ రాథోడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ స్కూల్ బస్సులను వివాహాలకు వినియోగించొద్దు



లోకల్ గైడ్, ఆమనగల్లు, ఆగస్టు 18:ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బస్సులను వివాహ వేడుకలు, ఇతర వ్యక్తిగత కార్యక్రమాలకు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని ఆమనగల్లు టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సు అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ట్రస్మా (ట్రస్మ), ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు వినతిపత్రం అందజేశారు.విద్యార్థుల రవాణా కోసం వినియోగించాల్సిన పాఠశాల బస్సులను ఇతర కార్యక్రమాలకు ఉపయోగించడం వల్ల తమ వ్యాపారంపై ప్రభావం పడుతోందని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యంగా వివాహాలు, ఇతర శు భకార్యాలకు అవసరమైన బస్సులను టూర్స్ అండ్ ట్రావెల్స్ నిర్వాహకుల నుంచి తీసుకునేలా పాఠశాలల యాజమాన్యాలు సహకరించాలని వారు కోరారు.విద్యార్థుల రవాణాకు ఉద్దేశించిన పాఠశాల బస్సులను అదే అవసరాలకు పరిమితం చేయడంతో పాటు, స్థానిక టూర్స్ అండ్ ట్రావెల్స్ నిర్వాహకులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో కల్వకుర్తి తాలూకా ఇన్చార్జ్ ఎడ్ల శ్రీశైలం, వర్త్యావత్ పాండు, ఇస్లావత్ రమేష్, నేనావత్ హనుమంతు, కొమ్ముగోని శీను, దేరంగుల మహేష్, ధర్మేందర్, వెంకటేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## చర్లలో ఆలయ భూముల పరిరక్షణకు శివాలయం కమిటీ మద్దతు





చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :చర్ల మండల కేంద్రంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ భూములను ఆక్రమణదారుల చెర నుంచి విడిపించి ఆలయ కమిటీకి అప్పగించాలని మహా రుద్రసేన వ్యవస్థాపకులు కొండా చరణ్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష మంగళవారం 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా చర్ల శివాలయం ఆలయ కమిటీ సభ్యులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం ఆలయ భూముల సమస్యపై తహసీల్దార్‌తో చర్చించారు. ఈ సందర్భంగా శివాలయం ఆలయ కమిటీ దైవ ప్రధాన సేవకులు జవ్వాది రవి మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాలుగా ఈ స్థలాన్ని ఆలయ కమిటీ పరిరక్షిస్తూ వస్తోందని తెలిపారు. ప్రస్తుతం కొంతమంది వ్యక్తులు ఆలయ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. గతంలో పలుమార్లు వినతిపత్రాలు సమర్పించగా, అప్పటి తహసీల్దార్ ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసి, స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ, అనంతరం ఆక్రమణదారులు తిరిగి వచ్చి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి నివాసం ఉంటున్నారని తెలిపారు. సమస్యపై అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోకుండా నోటీసులు, బోర్ల ప్రస్తావనతో కాలయాపన చేయడం సరికాదన్నారు. గత ఏడాదిన్నర కాలంగా ఆలయ భూమిని ఆక్రమణదారుల నుంచి విడిపించాలని రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ కమిటీ సభ్యులను పూజలు నిర్వహించకుండా ఆక్రమణదారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆలయ భూముల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా, సమస్యను పూర్తిస్థాయిలో విచారించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జవ్వాది రవి డిమాండ్ చేశారు. దేవాలయ భూములు కేవలం ఆస్తి మాత్రమే కాదని, భక్తుల విశ్వాసానికి, ఆధ్యాత్మిక భావోద్వేగాలకు సంబంధించినవని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, ఆలయ భూములపై సమగ్ర విచారణ జరిపించాలని, ఆక్రమణలు నిజమని తేలితే భూమిని స్వాధీనం చేసుకుని ఆలయ కమిటీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఆలయ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివాలయం ఆలయ కమిటీ సేవకులు పెందుర్తి ఆంజనేయులు, సిద్ధాంతి శ్రీను, నీలి ప్రసాద్, శ్యాం, గూడూరి కృష్ణమూర్తి, సత్యనారాయణ, సుజాత, కుమారు, కిషోర్, రాజేష్, ప్రమోద్, భాష, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గ యువతకుం స్థానికంగా వంద శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలి

మంత్రి డా. వివేక్ వెంకటస్వామికి సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి వినతి




మణుగూరు : లోకల్ గైడ్ న్యూస్ :పినపాక నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతకు స్థానికంగానే వంద శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, గనులు, భూగర్భ శాఖల మంత్రి డా. వివేక్ వెంకటస్వామిని కోరారు. మంగళవారం మణుగూరులో మంత్రి పర్యటన సందర్భంగా కర్నె రవి మంత్రిని కలిసి కార్మికులు, స్థానిక నిరుద్యోగ యువత, భూనిర్వాసితులు, విద్యార్థుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గం గనులు, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చెందుతున్నప్పటికీ స్థానిక యువతకు తగిన స్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడం లేదన్నారు. సారపాకలోని ఐటీసీ కర్మాగారం, అశ్వాపురంలోని హెవీ వాటర్ ప్లాంట్, మణుగూరులోని భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, సింగరేణి గనులతో పాటు ప్రైవేట్ కంపెనీలు, మైనింగ్ కాంట్రాక్టర్లు, అనుబంధ పరిశ్రమల్లో అర్హత కలిగిన స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలోని యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మణుగూరులోని ప్రభుత్వ ఐటీఐ అడ్వాన్స్‌డ్ టెక్నికల్ సెంటర్‌ను మరింత బలోపేతం చేసి మైనింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఈవీ టెక్నాలజీ, గ్రీన్ మొబిలిటీ, నిర్మాణ రంగం తదితర పరిశ్రమలకు అవసరమైన ఉద్యోగ ఆధారిత కోర్సులను విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి, భద్రాద్రి పవర్ ప్లాంట్, ఐటీసీ, హెవీ వాటర్ ప్లాంట్ తదితర ప్రాజెక్టుల వల్ల ప్రభావితమైన భూనిర్వాసిత కుటుంబాలకు ఉపాధి, పునరావాసం, పునరావాస ప్రయోజనాలు కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్, సెలవులు, భద్రతా ప్రమాణాలు తదితర చట్టబద్ధ హక్కులు సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సమర్థవంతమైన గ్రీవెన్స్ రిడ్రెసల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. స్థానిక గిరిజన యువత కోసం ప్రత్యేకంగా స్కిల్ డెవలప్‌మెంట్, కెరీర్ గైడెన్స్, అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాలను విస్తరించాలని, కార్మికులు, భూనిర్వాసితులు, నిరుద్యోగ యువత, విద్యార్థుల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు మణుగూరులో ప్రత్యేక లేబర్, ఎంప్లాయ్‌మెంట్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని మంత్రి డా. వివేక్ వెంకటస్వామిని కోరినట్లు కర్నె రవి తెలిపారు. తన విజ్ఞప్తిపై మంత్రి సానుకూలంగా స్పందించారని, కార్మికులు, స్థానిక యువత, భూనిర్వాసితులు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి హామీ ఇచ్చినట్లు కర్నె రవి పేర్కొన్నారు.

# వాహనాలను కండిషన్‌లో ఉంచుకోవాలి అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్



నారాయణపేట ఆగస్టు 18:నారాయణపేట జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్‌లోని పోలీసు వాహనాలను అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్ మంగ ళవారం తనిఖీ నిర్వహించా రు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించే వాహనాలు ఎల్లప్పుడూ మంచి కండిష న్‌లో ఉండేలా అధికారులు, డ్రైవర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాలని సూచించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వాహనాలు శాంతిభద్రతల పరిరక్షణ, పెట్రోలింగ్, అత్య వసర సేవలు, నేరాల నియంత్రణ వంటి కీలక విధుల్లో నిరంతరం వినియో గంలో ఉంటాయని తెలిపా రు. అందువల్ల వాహనాల ను నిర్లక్ష్యం చేయకుండా ప్రతిరోజూ పరిశీలించి, అవసరమైన సర్వీసింగ్, మరమ్మతులు వెంటనే చేయించుకోవాలని సూచించారు.ప్రతి రోజు విధులకు వెళ్లే ముందు వాహనాలను పూర్తిగా శుభ్రం చేసుకోవడంతో పాటు టైర్లు, బ్రేకులు, ఇంజిన్ ఆయిల్, కూలెంట్, బ్యాటరీ, లైట్లు, ఇండికే టర్లు, హారన్ తదితరాలను పరిశీలించుకోవాలని డ్రైవర్లకు సూచించారు. వాహనాల మెకానిజం, ప్రాథమిక సాంకేతిక అంశాలపై ప్రతి డ్రైవర్‌కు పూర్తి అవగాహన ఉండాల ని అన్నారు.వాహనంలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తినప్పుడు దానిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సంబంధిత అధి కారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయించు కోవాలని తెలిపారు. వాహనం కండిషన్‌లో లేకపోతే అత్యవసర సమ యంలో ఇబ్బందులు తలె త్తే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తప్ప నిసరిగా పాటించాలన్నారు.అదేవిధంగా డ్రైవింగ్ చేసే సమయంలో ట్రాఫిక్ నిబం ధనలు తప్పనిసరిగా పాటించాలని, వేగ నియంత్రణ పాటిస్తూ అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా డ్రైవింగ్‌లో జాగ్ర త్తలు పాటిస్తూ పోలీసు సిబ్బంది, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.పోలీసు వాహనా ల నిర్వహణ, భద్రత, డ్రైవ ర్ల పనితీరుపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అదనపు ఎస్పీ ఆదేశించారు. వాహనాలను శుభ్రంగా, సక్రమంగా, ఎల్ల ప్పుడూ వినియోగానికి సిద్ధంగా ఉంచడం ప్రతి డ్రైవర్ బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ తనిఖీలో ఏం టి ఓ,ఆర్ ఐ విజయ్ భాస్కర్, పోలీసు వాహన డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్య స్థాపనకు కృషి చేసిన వీరుడు

సర్దార్ సర్వయి పాపన్న గౌడ్

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్




నారాయణ పేట ఆగస్టు18:అణిచివేతకు వ్యతిరేకంగా బహుజన రాజ్య స్థాపనకు కృషి చేసిన వీరుడు సర్దార్ సర్వయి పాపన్న గౌడ్ అని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ కొనియాడారు, మంగళ వారం సర్దార్ జయంతి సందర్భంగా మాగనూరు మండల కేంద్రం లోని బస్టాండ్ చౌరస్తా లో అఖిల పక్ష నాయకులతో కలసి సర్దార్ సర్వయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సంద ర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ చూపిన పోరాట పటిమా ఆశయాలు నేటి తరానికి ఎంతో ఆదర్శనియమని పేర్కొన్నారు, అయన త్యాగాలు సేవలను నిరంతరం స్మరించుకో వలిసిన అవసరం ఉందని అన్నారు, పాపన్న గౌడ్ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలని పిలు పునిచ్చారు, ఈ కార్యక్రమం లో నాయకులు కె కృష్ణ య్య, డీలర్ వాబయ్య, గీత సంఘం అధ్యక్షులు ఆంజ నేయులు గౌడ్, పోస్ట్ రాజేందర్ గౌడ్,అశోక్ గౌడ్, రఘురామ్ గౌడ్,రాఘవేంద్ర గౌడ్, వేణు గౌడ్, ఆంజనే యులు గౌడ్, రవీందర్ గౌడ్, విష్ణు వర్ధన్ గౌడ్, వినో ద్ గౌడ్,సాయి గౌడ్,యల్లా గౌడ్, సురేష్ గౌడ్,మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం చిరస్మరణీ యం

జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను.



నారాయణపేట ఆగస్టు 18:సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థా యిగా నిలిచిపోయిందని నారాయణపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను అన్నారు. మంగళ వారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శప్రాయ మన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకా శాలు, గౌరవం కల్పించే దిశగా ప్రభుత్వాలు చేప డుతున్న సంక్షేమ, అభివృ ద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని కోరారు. పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో .గీతా సంఘం నాయకులు రఘురామయ్యగౌడ్,శ్యామ్ సుందర్ గౌడ్,గురునాథ్ రెడ్డి,జగదీష్ గౌడ్,చంద్ర శేఖర్ గౌడ్,భరత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద, బడుగు వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం...

ఇంటిగ్రేటెడ్ సమగ్ర పాఠశాల నిర్మాణానికి డైట్ కళాశాల స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని..



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు18(లోకల్ గైడ్ న్యూస్):డైట్ కాలేజ్ హనుమకొండ.లో పేద, బడుగు వర్గాల విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యా సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ సమగ్ర పాఠశాల నిర్మాణానికి సంబంధించి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని డైట్ కళాశాల ప్రాంగణాన్ని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం రెవెన్యూ, ఆర్‌వీఎం అధికారులతో కలిసి పరిశీలించారు.డైట్ కళాశాలకు సంబంధించి సుమారు 10ఎకరాల10 గుంటల స్థలం అందుబాటులో ఉన్న నేపథ్యంలో, ఇంటిగ్రేటెడ్ సమగ్ర పాఠశాల నిర్మాణానికి స్థలం అనుకూలత, కళాశాల హద్దులు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, రాకపోకలకు అనువైన పరిస్థితులు తదితర అంశాలను ఎమ్మెల్యే పరిశీలించారు.అలాగే డైట్ కళాశాల హద్దులకు సంబంధించిన కోఆర్డినేట్స్‌ను సకాలంలో అందించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే కోరారు. స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలు, హద్దులు, కోఆర్డినేట్స్ ఆధారంగా పాఠశాల నిర్మాణానికి అవసరమైన తదుపరి చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పేద, బడుగు వర్గాలకు చెందిన విద్యార్థులకు కూడా నాణ్యమైన, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ సమగ్ర పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు, సురక్షితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి కేటాయించిన ఇంటిగ్రేటెడ్ సమగ్ర పాఠశాల నిర్మాణానికి సంబంధించిన స్థల పరిశీలన, హద్దుల నిర్ధారణ, ఇతర పరిపాలనా ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఎంఆర్ ఓ. రవీందర్ రెడ్డి, ఆర్ ఐ. దశరథ రామ్ రెడ్డి,ఆర్‌వీఎం ఏఈ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల సరఫరాను పూర్తిగా అరికట్టాలి. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్. జిల్లాలో డ్రగ్స్ సరఫరా లేకుండా అన్ని శాఖల అధికారులు ప్రధాన బాధ్యతగా పనిచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. నషా ముక్త్ భారత్ అభియాన్, డ్రగ్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్‌లో భాగంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు అధికారులు నిరంతరం నిఘా పెట్టి తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి అధికారి బాధ్యతతో పనిచేస్తూ డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మెడికల్ కాలేజీలు, కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని ,ప్రతి పాఠశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటు చేయాలని, పాఠశాలల పరిసరాల్లో పాన్ షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలని ,ముఖ్యంగా హైస్కూల్ విద్యార్థులకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రభుత్వ హాస్టళ్లలో వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకుని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఆదేశించారు.డ్రగ్స్ సరఫరా ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టి తరచూ



తనిఖీలు నిర్వహించాలని, మున్సిపల్ అధికారులు కిరాణా దుకాణాలు, పాన్ షాపుల్లో తనిఖీలు చేపట్టాలని, డ్రగ్స్ అధికారులు మెడికల్ షాపులను తనిఖీ చేయాలని సూచించారు. పబ్లిక్ ప్రదేశాల్లో పొగతాగకుండా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి చట్ట ప్రకారం జరిమానా విధించాలని తెలిపారు.అదనపు ఎస్ పి రమేష్ మాట్లాడుతూజిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణం కల్పించేందుకు పోలీసు బృందాలతో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని,ఇప్పటికే జిల్లాలో 29 ఎఫ్ఐఆర్ లు నమోదు చేశామని, నేషనల్ హైవేలపై డ్రగ్స్ అక్రమ రవాణాపై నిఘా పెట్టి పట్టుకున్నామని, టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని, పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.డ్రగ్స్ సరఫరా, వినియోగానికి సంబంధించి ఎవరికైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని , సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలను అరికట్టడం పై ప్రతిజ్ఞ చేయించారు.కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్,రెవెన్యూ,పోలీస్,ఇతర సంబంధిత అధికారులు హాజరయ్యారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## ఎఫ్ఎల్ఎన్‌తో శ్వాస పీల్చాలి.. ఎఫ్ఎల్ఎన్‌తో శ్వాస వదలాలి

### ప్రాథమిక విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలే లక్ష్యంగా బోధన సాగాలి



భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ : ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయులందరూ విద్యార్థి కేంద్రంగా బోధన సాగించాలని, ఎఫ్ఎల్ఎన్‌కు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు సూచించారు. ఉపాధ్యాయులు "ఎఫ్ఎల్ఎన్‌తో శ్వాస పీల్చి.. ఎఫ్ఎల్ఎన్‌తో శ్వాస వదిలేంత ప్రాధాన్యతతో" ప్రాథమిక విద్యా బోధన నిర్వహించాలని పిలుపునిచ్చారు. మంగళవారం భద్రాచలం మండల రిసోర్స్ కేంద్రంలో ఎంఈఓ బెక్కంటి శ్రీనివాసరావు అధ్యక్షతన ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలు, కేజీబీవీ, ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల స్థాయిలో గుణాత్మక విద్యను సాధించేందుకు తరగతి గదిలో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను గుర్తించి, విద్యార్థి కేంద్రంగా బోధన ఎలా నిర్వహించాలనే అంశంపై సుమారు రెండు గంటల పాటు ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థుల అభ్యసనా స్థాయిలకు అనుగుణంగా బోధనా విధానాలను అమలు చేయాలని సూచించారు. బుధ, గురువారాల్లో మండలంలోని కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించనున్న సమావేశాల్లో చర్చించాల్సిన, పాటించాల్సిన, బోధించాల్సిన పలు అంశాలపై కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లకు ఎంఈఓ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈ ఏడాది మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక విద్యార్థుల నమోదును సాధించిన ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గవర్నమెంట్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు జాన్సన్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. రమా, మండల ప్రాథమికోన్నత పాఠశాల, జగదీష్ కాలనీ ప్రధానోపాధ్యాయుడు రాజా శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల, తాతగుడి సెంటర్ ప్రధానోపాధ్యాయుడు పాపయ్యలను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు గోపి, ఆర్కే, సీసీ బేబీ, ఐఈఆర్‌పీ ఎస్. పద్మ, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

### ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులు శిక్షార్హులు : డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హవీలా



భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ :విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీమతి హవీలా సూచించారు. ర్యాగింగ్ వంటి చర్యల వల్ల ఇతర విద్యార్థుల చదువుకు ఆటంకం కలగడమే కాకుండా వారి భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులు శిక్షార్హులని హెచ్చరించారు. మంగళవారం భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ వారోత్సవాల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ హవీలా మాట్లాడుతూ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ, యాంటీ ర్యాగింగ్ సెల్ పనిచేస్తున్నాయని తెలిపారు. ఎవరైనా విద్యార్థి ర్యాగింగ్‌కు గురైనట్లయితే నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని, యాంటీ ర్యాగింగ్ సెల్ ద్వారా బాధిత విద్యార్థులకు అవసరమైన కౌన్సెలింగ్ అందిస్తామని చెప్పారు. సీనియర్ విద్యార్థులు కళాశాలకు కొత్తగా వచ్చే జూనియర్ విద్యార్థుల పట్ల ప్రేమ, ఆప్యాయతతో మెలుగుతూ అందరూ కలిసి చదువుకోవాలని సూచించారు. ఎస్సై స్వప్న మాట్లాడుతూ విద్యార్థులు చదువులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతరులను ర్యాగింగ్ చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. అనవసర విషయాల్లో జోక్యం చేసుకుని సమస్యలను పోలీస్ స్టేషన్ వరకు తీసుకురావద్దని హితవు పలికారు. విద్యార్థినులు ప్రతి విషయానికి భయపడకుండా కళాశాలలోని ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ అందించే సూచనలు, సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాంబాబు, డాక్టర్ రాగ సుమ, డాక్టర్ నాగ సమీరా, సుధాకర్, రమేష్, పూర్ణిమ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాపురంలో తాగునీటి కష్టాలకు చెక్

### రూ.9 లక్షలనిధులతో నూతన పైప్‌లైన్ పనులకు శ్రీకారం



ఖమ్మం జిల్లా మధిర ఆగస్టు 18: లోకల్ గైడ్:కృష్ణాపురం గ్రామ ప్రజల తాగునీటి ఇబ్బందులను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంది. కృష్ణాపురం గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి ఎస్టీ కాలనీ ఓవర్‌హెడ్ ట్యాంక్ వరకు నూతన తాగునీటి పైప్‌లైన్ నిర్మాణానికి సుమారు రూ.9 లక్షల =ఔా నిధులు మంజూరయ్యాయి. ఈ పనులకు గ్రామ కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ భూక్య నాగేశ్వరరావు, గ్రామ మాజీ సర్పంచ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, ఏఎంసీ డైరెక్టర్ వేల్పుల చెంచయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పోచేపల్లి శంకర్‌రావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామంలో తాగునీటి సమస్యను గుర్తించి నిధులు మంజూరు చేయడంపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. నూతన పైప్‌లైన్ పూర్తయితే కృష్ణాపురం గ్రామ ప్రజల తాగునీటి కష్టాలు తొలగనున్నాయని నాయకులు పేర్కొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యను యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావద్దు



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి--యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలన్న జీఓఎంఎస్ నెం.97 నిర్ణయాన్ని తక్షణమే నిలిపివేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా నాయకులు, విద్యార్థులతో కలిసి కలెక్టర్ సి. నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు.పాలిటెక్నిక్ కళాశాలలను పీపీపీ విధానంలో నడిచే యూనివర్సిటీ పరిధిలోకి తీసుకెళ్తే పేద, మధ్యతరగతి, గ్రామీణ విద్యార్థులపై భవిష్యత్‌లో అధిక ఫీజుల భారం పడే ప్రమాదం ఉందన్నారు. ప్రత్యేక సాంకేతిక విద్యా వ్యవస్థ స్వతంత్రత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. డిప్లొమా విద్యార్థుల ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై అనిశ్చితి లేకుండా చూడాలని కోరారు.జీఓఎంఎస్ నెం.97ను ఉపసంహరించుకోవడంతో పాటు, పాలిటెక్నిక్ విద్య స్వతంత్రతను కాపాడాలని, ఖాళీ అధ్యాపక పోస్టులు భర్తీ చేసి ఆధునిక ల్యాబ్‌లు, పరికరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులతో చర్చించిన తర్వాతే నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

# నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా.

### తెలంగాణలోనే నెంబర్ వన్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతా.

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్.రూ.23.85 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.నల్గొండ పట్టణంలో సిసి రోడ్లు, డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్, తాగునీరు, విద్యుత్, పార్కులు ఇలా అన్ని సదుపాయాలను కల్పించి సమస్యలు లేని పట్టణంగా, తెలంగాణలోనే నంబర్ వన్ మున్సిపల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ డివిజన్లో 23 కోట్ల 85 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమి పూజ చేశారు.ముందుగా మంత్రి 3 వ డివిజన్లో షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీ నుండి శేషమ్మ గూడెం మీదుగా, అద్దంకి రహదారి వరకు 9 కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి, రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పానగల్ సమీపంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుండి డీఈఓ కార్యాలయం వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర వన్ టైం



ఇంప్రూవ్మెంట్ కింద 14.45 కోట్ల రూపాయల తో చేపట్టనున్న రోడ్డు పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఆయా డివిజన్ లలో మాట్లాడుతూ నల్గొండ పట్టణ అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, పట్టణానికి బయట 900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డును చేపట్టడం జరిగిందని, పట్టణంలో 500 కోట్లతో చేపట్టిన సిసి రహదారులు, డ్రైన్ల పనులు పురోగతిలో ఉన్నాయని, మారుమూల శివారు ప్రాంతాలను కలుపుకొని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. పట్టణంలో రహదారుల ఏర్పాటుతోపాటు, సైడ్ డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్ ,విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలని కల్పిస్తున్నామని, పట్టణానికి 24 గంటలు తాగునీరు అందించేలా ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి 83 కోట్ల రూపాయలతో వాటర్ ప్లాంట్ కు శంకుస్థాపన చేయగా, నెల రోజుల్లో ఆ వాటర్ ప్లాంట్ ద్వారా తాగునీరు అందించే పనులు శరవేగంగా నడుస్తున్నాయని, పట్టణానికి తాగినీటి కై ముఖ్యమంత్రిని ఒప్పించి మరో 300 కోట్ల రూపాయలు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇదివరకే పట్టణంలో 125 కోట్ల రూపాయలతో 12 తాగునీటి ట్యాంకులు చేపట్టగా, అందులో ఒకటి పూర్తి అయిందని, డిసెంబర్ నాటికి తక్కిన 11 వాటర్ ట్యాంకుల నిర్మాణాలు పూర్తయితాయని వెల్లడించారు.పట్టణంలో విద్యుత్ సమస్య లేకుండా ప్రధాన కాలనీలతో పాటు, శివారు గ్రామాలలో కూడా ఒక్కొక్కటి 3 కోట్ల రూపాయలు వెచ్చించి సబ్ స్టేషన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో పార్కులను అభివృద్ధి చేస్తున్నామని, అవసరమున్న చోట స్మశాన వాటికలు, దేవాలయాలు,చర్చిలు మసీదులను కట్టిస్తున్నామని, పట్టణానికి మొదటి విడత 700 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, అవసరమైతే మరిన్ని ఇండ్లు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ నెల 15న గొల్లగూడ సమీపంలో నిర్మించిన 552 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిష్పక్షపాతంగా, పార్టీలకతీతంగా లబ్ధిదారులకు అందించామని, నల్గొండ ను సమస్యలు లేని పట్టణంగా తీర్చిదిద్దాలన్నదే తన ధ్యేయమని చెప్పారు. పట్టణంలో లతీఫ్ సాబ్ గుట్ట, శివాలయం గుట్టలకు 150 కోట్ల రూపాయలతో రహదారులను మంజూరు చేయగా పనులు పురోగతిలో ఉన్నాయని, అంతేకాక రోప్ వే కూడా ఏర్పాటు చేస్తున్నామని, పట్టణంలో ప్రఖ్యాతిగాంచిన ఛాయా సోమేశ్వర దేవాలయాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు 150 కోట్ల రూపాయల ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించామని, పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సమస్యలు తీరుస్తామని, పట్టణానికి నడిబొడ్డున ఉన్న నాగార్జున కళాశాల బ్లాక్ ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, తెలంగాణలోనే మొదటి కళాశాల గా పేరుపొందిన ఎన్జీ కళాశాలను మోడల్ కళాశాలగా తీర్చిదిద్దేందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. రహదారులు, మౌలిక సదుపాయాలతో పాటు, మహిళా స్వయం సహాయక సంఘాలను అభివృద్ధి చేసేందుకు ఇటీవలే 3 కోట్ల రూపాయలతో పెట్రోల్ పంపును ప్రారంభించామని, 2 కోట్ల రూపాయలతో సూపర్ మార్కెట్ నిర్మిస్తున్నామని, అంతేకాక మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా గోదాముల నిర్వహణ, రైస్ మిల్లుల ఏర్పాటు వంటివి చేయిస్తున్నామని, సంఘంలో లేని మహిళలు కొత్త సంఘాలుగా ఏర్పాటు కావాలని ఆయన సూచించారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టణంలో రహదారులు, మౌలిక సదుపాయాల కల్పన వల్ల పట్టణం మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందని అన్నారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిమాట్లాడుతూ పార్టీలు,రాజకీయాలకతీతంగా నల్గొండ కార్పొరేషన్ ను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి అన్ని డివిజన్లను సమానంగా అభివృద్ధి చేస్తున్నారని, పట్టణంలో రహదారుల ఏర్పాటుతో పాటు, డివైడర్లు ,సెంట్రల్ లైటింగ్, హైమాస్ లైటింగ్, సుందరీకరణ వల్ల పట్టణానికి మరింత శోభను తీసుకొస్తుందని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, కార్పొరేటర్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, కార్పొరేటర్లు యమ కవిత, కేసాని వేణు గోపాల్ రెడ్డి, మల్లీశ్వరి తదితరులు మాట్లాడారు. డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, మున్సిపల్ కమిషనర్ వంశీ, ఆర్ అండ్ బి ఎస్ ఈ పున్నమోహన్, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ గణేష్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, తహసిల్దార్ పరశురాం, మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి, డిటిడిఓ, ఏసీఎస్ డైరెక్టర్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, కార్పొరేటర్లు స్వాతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్,3వ వార్డు ఇంచార్జ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, జాతీయ రహదారి అధికారులు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మం/ సింగరేణి, ఆగస్టు - 18: లోకల్ గైడ్:విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు భవిష్యత్‌లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.మంగళవారం సింగరేణి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కారేపల్లి-- రేలకాయపల్లి గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల ప్రవేశాలు, విద్యా ఫలితాలు, వారికి అందుతున్న భోజనం, వసతులు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.తరగతి గదుల్లోకి వెళ్లిన కలెక్టర్ బోధనా తీరును పరిశీలించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. విద్యార్థులు ఏయే సబ్జెక్టుల్లో ఆసక్తి చూపుతున్నారు, వారి భవిష్యత్ లక్ష్యాలు ఏమిటి, ఉన్నత విద్యలో ఏ కోర్సులను ఎంచుకోవాలని భావిస్తున్నారు, భవిష్యత్‌లో ఏ రంగాల్లో స్థిరపడాలనుకుంటున్నారు అనే విషయాలను తెలుసుకున్నారు.పాఠశాలలోని లైబ్రరీ, మ్యూజిక్ రూమ్, ఆర్ట్స్ గ్యాలరీ, సైన్స్ ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు. సైన్స్ ల్యాబ్‌లో విద్యార్థులు రూపొందించిన వివిధ ఆవిష్కరణలను తిలకించి వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు



ప్రోత్సహించాలని సూచించారు.ప్రస్తుతం పోటీ ప్రపంచంలో కేవలం విద్యార్హతలు మాత్రమే కాకుండా కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక పరిజ్ఞానం, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు వంటి నైపుణ్యాలు ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు కెరీర్ గైడెన్స్, ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, వివిధ ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.విద్యాధికారులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశంఅనంతరం పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యాలయ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల విద్యా ప్రగతి, మౌళిక వసతులు, సిబ్బంది, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై సమీక్షించారు.పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు ఖమ్మం-- చీమలపాడు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, నూతనంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని, పాఠశాల భవనం ప్రహరీ గోడపై సోలార్ విద్యుత్ కంచె ఏర్పాటు చేయాలని, పాఠశాల ప్రాంగణంలో అదనపు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అంశాలపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రతకు, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.మౌళిక వసతుల అభివృద్ధికి చర్యలుపాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు, విద్యా సదుపాయాలను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, విద్యా సామగ్రి, ప్రయోగశాలలు, లైబ్రరీ, క్రీడా సదుపాయాలు, విద్యుత్, తాగునీరు తదితర వసతులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, పారిశుద్ధ్యం, నాణ్యమైన ఆహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను అధికారులు, పాఠశాల సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు.సుమారు 9.57 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన జరుగుతుండగా, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిలోని ఆసక్తి, సామర్థ్యాలకు అనుగుణంగా భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకునేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాధించే దిశగా క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి



## పట్టుదలతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలి

క్రమశిక్షణతోనే ఇది సాధ్యం: మేజర్ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం



చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని, క్రమశిక్షణతోనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుందని చర్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం అన్నారు. సర్పంచ్ భర్త, యువజన కాంగ్రెస్ నాయకుడు వల్లి శ్రీకాంత్ జన్మదినం సందర్భంగా ఆయన స్నేహితులు, 2003--04 విద్యా సంవత్సరంలో చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యార్థి నిలయానికి 50 కిలోల బియ్యం, 20 స్టీల్ ప్లేట్లు, పండ్లు, స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ సామ్రాజ్యం మాట్లాడారు. విద్యార్థులు ఇతర వ్యాపకాలపై దృష్టి సారించకుండా చదువుపైనే శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్యను అభ్యసిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత స్థితికి చేరుకున్న వారిని ఆదర్శంగా తీసుకుని జీవితాన్ని సుస్థిరం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి జీవితంలో క్రమశిక్షణ ఎంతో అవసరమని, క్రమశిక్షణతో చదువుతో పాటు జీవితంలోనూ ఉన్నత స్థితికి చేరుకోవచ్చని అన్నారు. గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కోసం వనవాసీ కళ్యాణ పరిషత్ వంటి సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు సంస్థ ఆశయాలను గుర్తించి క్రమశిక్షణతో మెలుగుతూ సంస్థకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. సంస్థకు ప్రభుత్వాల నుంచి ఎటువంటి ఆదాయం సమకూరదని, కేవలం దాతల సహకారంతోనే విద్యార్థి నిలయాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ విషయాన్ని గుర్తించి దాతలు ముందుకు వచ్చి సహకారం అందించడం శుభపరిణామమన్నారు. విద్యార్థులు దాతల నమ్మకానికి అనుగుణంగా విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లి శ్రీకాంత్, పాసికంటి సంతోష్, బాజీ, గౌస్ పాషా, ఆలం సతీష్, గంప మాణిక్యాలరావు, కొండేటి చంద్రశేఖర్, తూము రాము, తోకల నాగేంద్ర, చంద్రమౌళి, సాంబ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్
## 376వ జయంతి వేడుకలు

నివాళులర్పించిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ మరియు గౌడ సంఘం నేతలు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )తెలంగాణ బహుజన వీరుడు, సామ్రాజ్యవాద నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను షాద్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించి,మొఘల్ సామ్రాజ్య పునాదులను కదిలించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని,నిరంకుశ భూస్వామ్య పోకడలపై తిరుగుబాటు చేసి,గోల్కొండ కోటపై బహుజన జెండాను ఎగురవేసిన ధీరుడని,అణచివేతకు గురైన వర్గాలను ఏకం చేసి,సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన సామాజిక విప్లవకారుడిగా ఆయన చరిత్రలో నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్ అనితరఘునాథ్ యాదవ్,వాణి పాండురంగ రెడ్డి,గౌస్ జానీ,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్,కానుగు అనంతయ్య,చింటు ప్రతాప్ రెడ్డి,చిన్న యాదగిర,జూపల్లి శంకర్, సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్,మాజీ సర్పంచ్ రంగయ్య గౌడ్,నక్కల వెంకటేష్ గౌడ్,అంజయ్య గౌడ్,రాఘవేందర్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,రజినీ కాంత్ గౌడ్,జయరాం గౌడ్,నర్సిమా గౌడ్,రవీందర్ గౌడ్,గోపాల్ గౌడ్,మహేష్ గౌడ్,అభి గౌడ్,ఉదయ్ గౌడ్,సురేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్,మరియు గౌడ్ సంగమ్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా.

తెలంగాణలోనే నెంబర్ వన్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతా.

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

రూ.23.85 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. నల్గొండ పట్టణంలో సిసి రోడ్లు, డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్, తాగునీరు, విద్యుత్, పార్కులు ఇలా అన్ని సదుపాయాలను కల్పించి సమస్యలు లేని పట్టణంగా, తెలంగాణలోనే నంబర్ వన్ మున్సిపల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్



పరిధిలో వివిధ డివిజన్లో 23 కోట్ల 85 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమి పూజ చేశారు.ముందుగా మంత్రి 3 వ డివిజన్లో షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీ నుండి శేషమ్మ గూడెం మీదుగా, అద్దంకి రహదారి వరకు 9 కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి, రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పానగల్ సమీపంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుండి డీఈఓ కార్యాలయం వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర వన్ టైం ఇంప్రూవ్మెంట్ కింద 14.45 కోట్ల రూపాయల తో చేపట్టనున్న రోడ్డు పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఆయా డివిజన్ లలో మాట్లాడుతూ నల్గొండ పట్టణ అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, పట్టణానికి బయట 900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డును చేపట్టడం జరిగిందని, పట్టణంలో 500 కోట్లతో చేపట్టిన సిసి రహదారులు, డ్రైన్ల పనులు పురోగతిలో ఉన్నాయని, మారుమూల శివారు ప్రాంతాలను కలుపుకొని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. పట్టణంలో రహదారుల ఏర్పాటుతోపాటు, సైడ్ డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్ ,విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలని కల్పిస్తున్నామని, పట్టణానికి 24 గంటలు తాగునీరు అందించేలా ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి 83 కోట్ల రూపాయలతో వాటర్ ప్లాంట్ కు శంకుస్థాపన చేయగా, నెల రోజుల్లో ఆ వాటర్ ప్లాంట్ ద్వారా తాగునీరు అందించే పనులు శరవేగంగా నడుస్తున్నాయని, పట్టణానికి తాగినీటి కై ముఖ్యమంత్రిని ఒప్పించి మరో 300 కోట్ల రూపాయలు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇదివరకే పట్టణంలో 125 కోట్ల రూపాయలతో 12 తాగునీటి ట్యాంకులు చేపట్టగా, అందులో ఒకటి పూర్తి అయిందని, డిసెంబర్ నాటికి తక్కిన 11 వాటర్ ట్యాంకుల నిర్మాణాలు పూర్తయితాయని వెల్లడించారు.పట్టణంలో విద్యుత్ సమస్య లేకుండా ప్రధాన కాలనీలతో పాటు, శివారు గ్రామాలలో కూడా ఒక్కొక్కటి 3 కోట్ల రూపాయలు వెచ్చించి సబ్ స్టేషన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో పార్కులను అభివృద్ధి చేస్తున్నామని, అవసరమున్న చోట స్మశాన వాటికలు, దేవాలయాలు,చర్చిలు మసీదులను కట్టిస్తున్నామని, పట్టణానికి మొదటి విడత 700 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, అవసరమైతే మరిన్ని ఇండ్లు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ నెల 15న గొల్లగూడ సమీపంలో నిర్మించిన 552 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిష్పక్షపాతంగా, పార్టీలకతీతంగా లబ్ధిదారులకు అందించామని, నల్గొండ ను సమస్యలు లేని పట్టణంగా తీర్చిదిద్దాలన్నదే తన ధ్యేయమని చెప్పారు. పట్టణంలో లతీఫ్ సాబ్ గుట్ట, శివాలయం గుట్టలకు 150 కోట్ల రూపాయలతో రహదారులను మంజూరు చేయగా పనులు పురోగతిలో ఉన్నాయని, అంతేకాక రోప్ వే కూడా ఏర్పాటు చేస్తున్నామని, పట్టణంలో ప్రఖ్యాతిగాంచిన ఛాయా సోమేశ్వర దేవాలయాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు 150 కోట్ల రూపాయల ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించామని, పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సమస్యలు తీరుస్తామని, పట్టణానికి నడిబొడ్డున ఉన్న నాగార్జున కళాశాల బ్లాక్ ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, తెలంగాణలోనే మొదటి కళాశాల గా పేరుపొందిన ఎన్జీ కళాశాలను మోడల్ కళాశాలగా తీర్చిదిద్దేందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. రహదారులు, మౌలిక సదుపాయాలతో పాటు, మహిళా స్వయం సహాయక సంఘాలను అభివృద్ధి చేసేందుకు ఇటీవలే 3 కోట్ల రూపాయలతో పెట్రోల్ పంపును ప్రారంభించామని, 2 కోట్ల రూపాయలతో సూపర్ మార్కెట్ నిర్మిస్తున్నామని, అంతేకాక మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా గోదాముల నిర్వహణ, రైస్ మిల్లుల ఏర్పాటు వంటివి చేయిస్తున్నామని, సంఘంలో లేని మహిళలు కొత్త సంఘాలుగా ఏర్పాటు కావాలని ఆయన సూచించారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టణంలో రహదారులు, మౌలిక సదుపాయాల కల్పన వల్ల పట్టణం మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందని అన్నారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిమాట్లాడుతూ పార్టీలు,రాజకీయాలకతీతంగా నల్గొండ కార్పొరేషన్ ను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి అన్ని డివిజన్లను సమానంగా అభివృద్ధి చేస్తున్నారని, పట్టణంలో రహదారుల ఏర్పాటుతో పాటు, డివైడర్లు ,సెంట్రల్ లైటింగ్, హైమాస్ లైటింగ్, సుందరీకరణ వల్ల పట్టణానికి మరింత శోభను తీసుకొస్తుందని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, కార్పొరేటర్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, కార్పొరేటర్లు యమ కవిత, కేసాని వేణు గోపాల్ రెడ్డి, మల్లీశ్వరి తదితరులు మాట్లాడారు. డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, మున్సిపల్ కమిషనర్ వంశీ, ఆర్ అండ్ బి ఎస్ ఈ పున్నమోహన్, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ గణేష్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరీ రమేష్, తహసిల్దార్ పరశురాం, మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి, డిటిడిఓ, ఏసీఎస్ డైరెక్టర్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, కార్పొరేటర్లు స్వాతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్,3వ వార్డు ఇంచార్జ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, జాతీయ రహదారి అధికారులు, తదితరులు ఉన్నారు.

# మణుగూరు ఐటీఐ--ఏటీసీ విద్యార్థుల నూతన ఆవిష్కరణలు అభినందనీయం



మణుగూరు : లోకల్ గైడ్ న్యూస్ :మణుగూరు ప్రభుత్వ ఐటీఐ--అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనులు, భూగర్భ శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మణుగూరు ఐటీఐ--ఏటీసీ విద్యార్థుల నూతన ఆవిష్కరణల అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలను పరిశీలించారు. విద్యార్థులు పార్థసారథి, స్ఫూర్తి పాత వాహనాల విడిభాగాలను పునర్వినియోగం చేస్తూ రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాల తయారీ విధానం, సాంకేతికత, పనితీరును మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన ఐటీఐ--ఏటీసీ విద్యార్థులు రూపొందించిన వివిధ నూతన పరికరాలను కూడా పరిశీలించి అభినందించారు. మణుగూరు వంటి మారుమూల ఏజెన్సీ ప్రాంతానికి చెందిన విద్యార్థులు సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణలు చేయడం అభినందనీయమని మంత్రి అన్నారు. పార్థసారథి, స్ఫూర్తి రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సాంకేతికంగా అభివృద్ధి చేసి కమర్షియల్ వెహికల్స్గా రూపొందించేందుకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థుల ప్రాజెక్టులు మార్కెట్లో ఉపయోగపడే ఉత్పత్తులుగా మారేలా పరిశ్రమల సహకారం అందిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా టాటా సంస్థతో కలిసి 119 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. తెలంగాణలో సుమారు రూ.4 వేల కోట్ల పెట్టుబడితో ఈ సాంకేతిక కేంద్రాల అభివృద్ధికి టాటా సంస్థ సహకరిస్తోందన్నారు. సంప్రదాయ ఐటీఐ కోర్సులతో పాటు పరిశ్రమలకు అవసరమైన ఆధునిక సాంకేతిక కోర్సులను ఏటీసీల్లో ప్రవేశపెడుతున్నామని చెప్పారు. మణుగూరు ఏటీసీలో శిక్షణ పొందుతున్న విద్యార్థుల్లో సుమారు 100 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు టాటా సంస్థ ముందుకు వచ్చిందని మంత్రి తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని 119 ఏటీసీల విద్యార్థుల మధ్య ఇన్నోవేషన్ పోటీలు నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. అత్యుత్తమ ఆవిష్కరణలు చేసిన విద్యార్థులకు అవార్డులతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో యువత, యువ రైతుల కోసం వ్యవసాయ రంగానికి సంబంధించిన ఆధునిక సాంకేతిక కోర్సులను త్వరలో ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ను కూడా అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విదేశాల్లో తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు టామ్కామ్ ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. జర్మన్, జపనీస్ భాషల్లో శిక్షణ అందించి జర్మనీ, జపాన్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం టామ్కామ్కు రూ.90 కోట్లు కేటాయించిందని చెప్పారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్షిప్పు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, ఇప్పటివరకు సుమారు లక్ష ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. రాబోయే రెండున్నరేళ్లలో మరో లక్ష ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. చెన్నూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఐటీఐ ఉత్తీర్ణులైన సుమారు 100 మంది యువతకు జర్మన్ భాషలో శిక్షణ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. మణుగూరు ప్రాంతంలో కూడా ఇదే తరహాలో నైపుణ్య, విదేశీ భాషా శిక్షణ అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఐటీసీ సంస్థతో సమన్వయం చేసుకుని సీఎస్ఆర్ నిధులతో మణుగూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ను ఆదేశించారు. సుమారు 100 మంది యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేలా పరిశ్రమలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ మణుగూరు వంటి ఆదివాసీ ప్రాంతంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఏటీసీ ఏర్పాటు కావడం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమన్నారు. విదేశీ భాషలు నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలను అభినందిస్తూ వారి సృజనాత్మకతను మరింత ప్రోత్సహించాలని కోరారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం ప్రధానంగా గిరిజన, ఏజెన్సీ ప్రాంతమని తెలిపారు. మణుగూరులో సింగరేణి, బీటీపీఎస్, అశ్వాపురంలోని భారజల కర్మాగారం, బూర్గంపాడులో ఐటీసీ, పాల్వంచలో నవభారత్, కేటీపీఎస్ వంటి పరిశ్రమలు ఉన్నందున పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తే విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. మణుగూరు ఏటీసీలో 244 మంది, ఐటీఐలో 168 మంది, మొత్తం 412 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఏటీసీలో శిక్షణ పూర్తి చేసుకున్న 50 మంది విద్యార్థులకు అభినందన పత్రాలు అందజేశారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల కోసం మణుగూరు ఐటీఐ--ఏటీసీ వద్ద రెసిడెన్షియల్ హాస్టల్ ఏర్పాటు చేయాలని మంత్రి వివేక్ వెంకటస్వామిని కోరారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ మణుగూరు ప్రాంతం సుమారు 80 శాతం ఏజెన్సీ, షెడ్యూల్డ్ ఏరియా పరిధిలో ఉందన్నారు. సింగరేణి, నవభారత్, ఐటీసీ వంటి పరిశ్రమలు ఉన్నందున పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ అందించాల్సిన అవసరం ఉందన్నారు. మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులతో పాటు రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సీ ఎన్ సీ వంటి ఆధునిక కోర్సులకు మంచి డిమాండ్ ఉందని తెలిపారు. విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ను అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. పరిశ్రమలతో సమన్వయం చేసుకుని ప్లేస్మెంట్ అవకాశాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటామని, జిల్లా స్థాయిలో




ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించి ఐటీఐ, ఏటీసీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. విద్యార్థుల నైపుణ్యాలు, పరిశ్రమల అవసరాలను అనుసంధానం చేసేందుకు ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల శ్రేష్ట, ఎంప్లాయ్మెంట్, ట్రైనింగ్ సెంటర్స్ జాయింట్ డైరెక్టర్ నగేష్, టామ్కామ్ ఈవో గౌస్ పాషా, రతన్ టాటా ఆర్డీడీ కోటేశ్వరరావు, ఏటీసీ కళాశాల ప్రిన్సిపాల్ సారంగపాణి, తహసీల్దార్ అద్దంకి నరేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార రంగంలో ఉన్నత స్థాయికి చేరాలి

## ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

## విజయ్ జువేలర్స్ మొదటి వార్షికోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ పట్టణంలో శివాజీ చౌక్ దగ్గర విజయ్ ఆచార్య,మరియు సుకుమార్ ఏర్పాటు చేసిన విజయ్ జువేలర్స్ మొదటి వార్షికోత్సవ వేడుకలకు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మొదటి వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన బంగారు,వెండి ఆభరణాలను అందిస్తూ విజయవంతంగా మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్నందుకు విజయ్ జ్యువెలర్స్ యజమానులను,ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఈ సంస్థ మరిన్ని శాఖలతో విస్తరించి,కస్టమర్ల నమ్మకాన్ని చూరగొంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్సీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ అనిత రఘునాథ్ యాదవ్, వాణి పాండురంగ రెడ్డి,అశోక్ యాదవ్,మాజీ కౌన్సిలర్లు యుగేందర్,చిన్న యాదగిరి,చెన్నయ్య,కాంటెస్టెడ్ కౌన్సిలర్ సలీం,మహాదేవ్ పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్,మొదల్లగూడ మాజీ సర్పంచ్ నాగర్ కుంట ఉమా ప్రవీణ్ రెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకులు రఘుపతి రెడ్డి,అశ్రఫ్,రమేష్ గౌడ్,వెంకట్ రెడ్డి,క్రిష్ణ గౌడ్,దినేష్ సాగర్,శివా చారి,నర్సింగ్,అఖిబ్ తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



బెజ్జంకి ఆగస్టు 18(లోకల్ గైడ్):సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం బేగంపేట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా బెజ్జంకి రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా పట్నం అంజి, గౌరవ అధ్యక్షుడిగా అంతయ్య, అధికార ప్రతినిధిగా బీటెక్ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా జనగం శంకర్, బెజ్జంకి శంకర్, ఉపాధ్యక్షులుగా సంజీవ్, సతీష్, ఆర్గనైజర్‌గా ప్రదీప్, సోషల్ మీడియా బాధ్యతల్లో అజయ్, అంజయ్య, కిరణ్, పవన్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేస్తామని, జిల్లా కమిటీ మండల కమిటీతో అనుసంధానం గా ఉంటామని తెలిపారు. గ్రామంలో ఇలాంటి సమస్య వచ్చినా కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతామని, యువతను ఐక్యం చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## గొప్ప పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్: కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట, ఆగస్టు 18(లోకల్ గైడ్): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప పోరాటయోధుడని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. మంగళవారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని ఎన్సాన్‌పల్లి వెళ్లే మార్గంలోని చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ఆయన ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. నాటి కాలంలో అన్ని వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలనే ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఆయన చేసిన పోరాటం గొప్పదని అన్నారు. విశ్వకీర్తి పొందిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్పదనాన్ని స్మరించుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సయ్యద్ రఫీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, గౌడ సంఘ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కర ఏర్పాట్ల పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

అధికారులకు కలెక్టర్ భవేష్ మిశ్రా దిశానిర్దేశం

యంచ వద్ద పుష్కరఘాట్ నిర్మాణానికి అనువైన స్థలం పరిశీలన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 18 : గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని నవీపేట మండలం యంచ వద్ద పుష్కర ఘాట్ నిర్మాణానికి నిధులు మంజూరైన నేపథ్యంలో కలెక్టర్ మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి అనువైన స్థలం కోసం క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులతో ముఖాముఖి భేటీ అయి, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. యంచ గ్రామ శివారులో ఎక్కడ పుష్కర ఘాట్ ఏర్పాటు చేస్తే భక్తులకు అనుకూలంగా ఉంటుంది, అవసరమైన స్థలం అందుబాటులో ఉందా, రవాణా వసతి, ఇతర సదుపాయాలు, భద్రతాపరమైన అంశాలు తదితర వాటి గురించి సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన అన్ని అంశాలను క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని, ప్రభుత్వం నిర్ధారణ చేసిన ప్రాంతంలోనే పుష్కరఘాట్ నిర్మాణం చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు. పరిశీలన జరిపిన ప్రాంతంలో ప్రభుత్వ స్థలం ఏమేరకు అందుబాటులో ఉంది, పట్టా భూములు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయన్నది పక్కాగా సర్వే నిర్వహించి వారం రోజుల్లోపు మార్కింగ్ పూర్తి చేయాలని స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలను అట్టహాసంగా నిర్వహించేలా ప్రభుత్వం సంకల్పించిన దృష్ట్యా, విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా పనులను చేపట్టి, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర దేవాలయం యంచ గ్రామానికి అత్యంత చేరువలో ఉన్నందున గోదావరి పుష్కర పుణ్య స్నానాల కోసం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున లోటుపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. కలెక్టర్ వెంట రెవెన్యూ, ఇరిగేషన్, ఎండోమెంట్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

## సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

అదనపు కలెక్టర్ భుజంగరావు ఘనంగా జయంతి వేడుకలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 18 : స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని వక్తలు పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రం వినాయకనగర్ లో గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి అదనపు కలెక్టర్ భుజంగరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన జయంతి వేడుకల సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు. దౌర్జన్యాలు, అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి సర్వాయి పాపన్న అని గుర్తు చేశారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేలాది మందితో సైన్యాన్ని సమీకరించుకుని పన్నుల వ్యవస్థ లేని గొప్ప పరిపాలనను పాపన్న గౌడ్ అందించారని కొనియాడారు. గోల్కొండ కోటను సైతం పాలించడం సర్వాయి పాపన్న ధైర్య సాహసాలను చాటుతోందన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ మార్గదర్శకత్వం ఎంతో అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, బీసీ సంఘాల నాయకులు, గౌడ సంఘాల ప్రతినిధులు, గీత వృత్తిదారులు పాల్గొన్నారు.

## మాదిగల అభ్యున్నతికి పాటుపడాలి.

- ఎమ్మార్పీఎస్ నాయకులు స్వామిదాస్

- బండమీదిపల్లిలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



లోకల్ గైడ్/తాండూర్: మాదిగల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు స్వామిదాస్ మాదిగ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల పరిధిలోని బండమీదిపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దుబాని శేఖర్ మాదిగ, అధికారిగా దుబాని అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శులుగా ఓటుపల్లి శ్రీనివాస్, దుబాని రాజు, ఉపాధ్యక్షులుగా దుబాని శ్రీకాంత్, దుబాని శ్రీనివాస్, కోశాధికారిగా నరేష్ మాదిగను ఎంపిక చేశారు. కార్యదర్శులుగా అశోక్ మాదిగ, ఎం. సురేందర్, ఎమ్మాన్యూల్, శ్యాముసుందర్, కే. రాజు, కే. చంటి, యు. రమేష్, డి. రమేష్, ఎం. రాములు ఎంపికయ్యారు. మండల సభ్యులుగా ఎం. సురేష్ మాదిగ, ఎం. మహేంద్ర మాదిగలను నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ బలోపేతానికి, మాదిగల హక్కులు, అభ్యున్నతి కోసం ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు.

## 50 శాతం రాయితీపై విత్తనాల పంపిణీ.

## - మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతం.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఎఫ్ఎస్ఎం--ఎంఏఎన్‌పీ పథకం కింద రైతులకు 50 శాతం రాయితీపై మంగళవారం కంది, మినుము, పెసర విత్తనాలను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతం వెల్లడించారు. ఈ సందర్భంగా తాండూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు అరుణ మాట్లాడుతూ...ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు రబీ సాగును చేపట్టి తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరి, చెరకు, మొక్కజొన్న వంటి అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా కంది, మినుము, పెసర, రాగి, జొన్న పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ గ్రామ సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారులు దేవేందర్, చంద్రకళ, శ్రవణ్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## మినీ జాబ్ మేళాకు విశేష స్పందన...

## వేల్పుల విజేత, జిల్లా ఉపాధి కల్పనాధికారిణి




నిజామాబాదు జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 18: నిజామాబాదు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, శివాజీ నగర్ నందు మంగళవారం జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని జిల్లా ఉపాధి కల్పనాదికారిణి వేల్పుల విజేత తెలిపారు. ఇట్టి జాబ్ మేళాలో మూడు ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. నిజామాబాద్ లోని స్థానిక ప్రూడెన్స్ హాస్పిటల్, అపోలో ఫార్మసీ, మహీంద్రా షోరూం లలో గల స్థానిక ఖాళీలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయి. ప్రూడెన్స్ హాస్పిటల్లో నర్సులు, రిసెప్షనిస్ట్ ఖాళీలకు, అపోలో ఫార్మసీ నందు ఫార్మసిస్ట్,



అసిస్టెంట్ ఫార్మసిస్టు, అప్రెంటిస్ ఖాళీలకు, మహేంద్ర షో రూమ్ లో మేనేజర్లు, మెకానిక్ లు, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ఖాళీలకు ఇంటర్వ్యూ నిర్వహించబడ్డాయి. ఈ మినీ జాబ్ మేళాలో 168 మంది నిరుద్యోగులు పాల్గొనగా వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి 52 మందిని వివిధ ఖాళీలకు ఎంచుకున్నారని వివరించారు .వారికి వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు జిల్లా ఉపాధి కల్పనాదికారిణి వేల్పుల విజేత చేతుల మీదుగా అందచేశారు. వారికి జీతం 13,500 నుండి 18,000 వరకు ఇవ్వబడుతుందని వెల్లడించారు . ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పనాధికారిణి వేల్పుల విజేత మాట్లాడుతూ స్థానిక ఖాళీలు వెతికి నిరుద్యోగ యువత కోసం స్థానిక జాబ్ మేళా ఏర్పాటు చేయబడిందని, దానిని సద్వినియోగం చేసుకున్న యువకులకు, నిరుద్యోగులకు శుభాకాంక్షలు తెలియచేశారు..ఇకపై ప్రతినెల స్థానిక ఖాళీలతో జాబ్ మేళా నిర్వహిస్తామని ప్రకటించారు. గతంలో నిర్వహించిన విదేశీ మెగా జాబ్ మేళా నందు 4620 మంది నిరుద్యోగులు టామ్ కామ్ లో నమోదు కబడ్డారని, వారిలో మొదటి దశలో 120 మంది జర్మనీ దేశం లో ఉద్యోగాలకు ఎంపిక కాబడ్డారని తెలిపారు. వారి కొరకై వచ్చే వారంలో జర్మనీ భాష శిక్షణా తరగతులు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. అందరు నిరుద్యోగులు జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఇట్టి జాబ్ మేళా నందు హెచ్‌ఆర్ లు కిరీటి, మారుతి,జపానియా, కార్యాలయ సిబ్బంది స్వాతి, అనిత్,సందీప్, సత్యనారాయణ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల సరఫరాలో రైతులకు ఇబ్బందులు తలెత్తొద్దు.

## - అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అరుణ.

## - ఎరువుల దుకాణాల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు.



లోకల్ గైడ్/పెదేముల్:ఎరువులను సరఫరా చేయటంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారి అరుణ ఆదేశించారు. మంగళవారంపెదేముల్ మండల కేంద్రంలో ఎరువుల డీలర్ దుకాణాల్లో వ్యవసాయ శాఖ టాస్క్‌ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు, రైతులకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఎరువుల విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశంపై అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డీలర్ దుకాణాల్లోని ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ వివరాలు, ధరల పట్టికలు, నేమ్ బోర్డులు, ఇతర సంబంధిత రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న ఎరువుల నిల్వలు, రికార్డుల్లో నమోదైన వివరాలతో సరిపోలుతున్నాయా, నిబంధనల ప్రకారం రికార్డులు నిర్వహిస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అరుణ, మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతమ్, తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఎంపీడీవో తిరుమల స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎరువుల విక్రయాలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా జరిగేలా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించే డీలర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# లింగ నిర్ధారణ పరీక్షలపై ఉక్కుపాదం మోపాలి

కలెక్టర్ భవేష్ మిశ్రా

పరీక్షల నిషేధ చట్టం జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 18 : పుట్టబోయే శిశువు అమ్మాయా, అబ్బాయా అని తెలియజేసేందుకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. పుట్టబోయేది ఆడ శిశువు అని నిర్ధారణ చేసి, గర్భవిచ్చిత్తికి పాల్పడడం క్షమించరాని నేరమని, ఇది ఎంతో శోచనీయమని అన్నారు. ఈ తరహా చర్యలకు పాల్పడే వారిని ఎంతమాత్రం ఉపెక్షించకుండా, బాధ్యులపై ఎం.టి.పి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం గర్భస్థపూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ జరిగింది. ఈ సందర్భంగా లింగ నిర్ధారణ పరీక్షల నిరోధానికి చేపడుతున్న చర్యల విషయమై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకుని నివేదికలు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ పనితీరు ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. నామ్ కే వాస్తేగా సమావేశాలు నిర్వహించి తీర్మానాలు రాసుకోవడంతోనే సరిపెట్టుకోకుండా, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న స్కానింగ్ కేంద్రాలపై క్షేత్ర స్థాయిలో గట్టి నిఘా ఉంచాలని అన్నారు. జనన వివరాలను అనుసరిస్తూ ఆడ, మగ నిష్పత్తిలో ఎక్కువ వ్యత్యాసం ఉంటే, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ, భ్రూణ హత్యలు జరుగుతున్నట్లు భావించాల్సి వస్తుందన్నారు. ఈ తరహా వ్యత్యాసం ఎక్కువగా నగరాలు, పట్టణ ప్రాంతాలలోనే కనిపిస్తోందని, దీనిని బట్టి గుట్టు చప్పుడు కాకుండా లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు జరుగుతున్నట్లు తెలుస్తోందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో గట్టి నిఘా ఉంచితే ఈ తరహా అమానవీయ ఘటనలకు ఆస్కారం ఉండదని సూచించారు. ఎన్ని కఠిన చట్టాలు ఉన్నా, వాటి అమలు సక్రమంగా లేకపోతే ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇకపై జిల్లాలో ఎక్కడ కూడా లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు జరుగకుండా గట్టి నిఘా పెట్టాలని, నిబంధలను అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేయాలని, స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భం దాల్చిన నాటి నుండి గర్భిణీల వివరాలను పక్కాగా నమోదు చేయాలని, వారిలో ఎంతమందికి కాన్పు జరిగిందన్నది పరిశీలించాలన్నారు. గర్భం దాల్చిన మీదట కాన్పు జరగని కేసులను క్షుణ్ణంగా పరిశీలిస్తే, గర్భ నిర్ధారణ, గర్భ విచ్ఛిత్తి ఘటనలను గుర్తించేందుకు ఆస్కారం ఉంటుందని, తద్వారా ఈ చర్యలకు పాల్పడిన స్కానింగ్ సెంటర్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పక్కాగా నిబంధనలు పాటించే స్కానింగ్ కేంద్రాలకే లైసెన్సులు రెన్యూవల్ చేయాలని ఆదేశించారు. పి.సి.పి.ఎన్.డి.టి, ఎం.టి.పీ చట్టాలను ఉల్లంఘించడం వల్ల సమాజంలో స్త్రీ, పురుషుల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతున్నదని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. పుట్టబోయే శిశువు ఆడ, మగ ఎవరైనా సరే, అందరూ సమానమే అని ప్రజల్లో విస్తృతంగా అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, కమిటీ సభ్యులు ఎస్.సిద్దయ్య, బి.ఆంజనేయులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక



## సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ,



భూపాలపల్లి నియోజకవర్గ ఆగస్టు 18 జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం రవి పటేల్ మీడియాతో మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న గౌడ్



కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, తెలంగాణలో సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహోన్నత యోధుడు అని అన్నారు. సామాన్య ప్రజలను ఏకం చేసి, అప్పటి సామాజిక ఆధిపత్యాలకు వ్యతిరేకంగా పోరాడి, ప్రజలలో ధైర్యం మరియు ఆత్మవిశ్వాసాన్ని నింపిన గొప్ప నాయకుడని కొనియాడారు.సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రవి పటేల్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, అణగారిన వర్గాలకు రాజ్యాధికారంలో సముచిత వాటా కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం ప్రజా పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.సర్వాయి పాపన్న గౌడ్ కలలు కన్న సమాజంలో కుల, ఆర్థిక, సామాజిక వివక్షలకు తావులేకుండా ప్రతి పేదవాడికి విద్య, వైద్యం, ఉపాధి, గౌరవప్రదమైన జీవితం అందేలా పోరాడటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం నాటి ఆధిపత్యాలకు వ్యతిరేకంగా సాగితే.. నేడు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సామాజిక న్యాయం, సమానత్వం, బహుజన రాజ్యాధికారం కోసం పోరాడుతోంది. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ బహుజనుల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతాం" అని రవి పటేల్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని

## రైతులు సాగునీటి అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి.

- జిల్లా కలెక్టర్ కుమార దీపక్.- నూతనంగా నిర్మిస్తున్న విఓ భవనం పనులను పరిశీలన.

- ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.- విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే రీతిగా ప్రభుత్వం చర్యలు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఎల్ నినో నేపథ్యంలో రైతులు సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటి అవసరం గల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలంలో గల గొల్లవాగు మధ్యతరహా ప్రాజెక్టును సందర్శించి నీటి నిల్వ స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం



రాష్ట్రంలో నెలకొన్న లోటు వర్షపాతం నేపథ్యంలో రైతులు వరి మినహా తక్కువ నీటి అవసరం ఉన్న ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. ప్రాజెక్టులోని నీటి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. భీమారం మండల తహసీల్దార్ కార్యాలయ నిర్మాణం కోసం ప్రతిపాదిత భూమి, మండలంలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న విఓ భవనం పనులను పరిశీలించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ విలువైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల పనులను పరిశీలించి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వంటశాలను పరిశీలించి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థుల చదువు, పరీక్షల సన్నద్ధతపై సమీక్షించి, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాలలు, మరుగుదొడ్లు, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే రీతిగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారితో మాట్లాడి వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాలపై సూచనలు చేశారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, ప్రభుత్వ పథకాలు, పంటల సాగుకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులోకి తీసుకెళ్లాలని సూచించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం సమాజానికి ఆదర్శం హుజురాబాద్ బీసీ జేఏసీ నాయకుల ఉద్బోధ



కరీంనగర్ జిల్లా, ఆగస్టు 18 న్యూస్ హుజురాబాద్ సైదాపూర్ రోడ్డులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఉత్సవ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ రెంటాల సుహాసిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవాధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌడ సామాజిక వర్గానికి గర్వకారణమన్నారు.గోల్కొండ కోటపై జెండా ఎగురవేసి మొగల్ పాలకులను ఎదిరించిన ధీరుడిగా పాపన్న గౌడ్ చరిత్రలో నిలిచిపోయారన్నారు.బలహీన వర్గాల కోసం పోరాడి, వారి హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు.పాపన్న గౌడ్ స్ఫూర్తితో బీసీ, బలహీన వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షుడు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, బీసీ జాతీయ సంక్షేమ సంఘం మహిళా జనరల్ సెక్రటరీ దేవసాని ప్రియదర్శిని, నాయకులు విలాసాగరపు వీరస్వామి, చీకట్ల సమ్మయ్య, మామునూరు ప్రవీణ్‌కుమార్, కొలిపాక క్రాంతికుమార్, చల్లూరి రఘుచారి, పంజాల శ్రీధర్, దాసరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి.

- జిల్లా కలెక్టర్ కుమార దీపక్.

- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఆగష్టు 18 సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే లతో కలిసి హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా కష్టపడి పనిచేసి చిన్న చిన్న



లక్ష్యాలను సాధిస్తూ పెద్ద లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు. మనమంతా ఐక్యంగా ఉన్నంతకాలం అభివృద్ధి వైపు ముందుకు సాగగలుగుతామని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ద్వారా ఆత్మవిశ్వాసం, సమష్టి కృషి ఉంటే మంచి ఫలితాలను సాధించవచ్చనే సందేశం తెలుస్తుందని, పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. మహానుభావుల ఆశయాలు, ఆచరణాత్మక పద్ధతులు భావితరాలకు తెలిసే విధంగా మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.

## షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థుల భద్రత, రక్షణపై అవగాహన కార్యక్రమం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఆగష్టు 18 మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణకాలనీ కేరళ మోడల్ హైస్కూల్‌లో మంగళవారం జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి ఆదేశాల మేరకు నిర్వహించిన షీ టీమ్ సిబ్బంది విద్యార్థులకు షీ టీమ్‌ల విధులు, ప్రధాన ఉద్దేశాలు, మహిళలు,బాలికల భద్రత కోసం అందిస్తున్న సేవల గురించి వివరించారు.ఈ సందర్భంగా సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు,రహదారి భద్రత,ట్రాఫిక్ నిబంధనలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఏదైనా ఆపద లేదా సమస్య ఎదురైనప్పుడు వెంటనే డయల్ 112కు ఫోన్ చేయాలని సూచించారు.అలాగే రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల షీ టీమ్ వాట్సాప్ నంబర్ 8712659385ను సంప్రదించాలని,ఈ నంబర్లను విద్యార్థులు గుర్తుంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ కానిస్టేబుళ్లు వనిత,సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజికన్యాయం,సమానత్వం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం చిరస్మరణీయం.

-జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను.



నారాయణపేట జిల్లా ప్రతినిధి1 8సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సా మాజిక న్యాయం,సమానత్వంకోసం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని నా రాయణపేట జిల్లా రెవెన్యూ అద నపు కలెక్టర్ శ్రీను అన్నారు. మం గళవారం సర్దార్ సర్వాయి పాప న్న గౌడ్ జయంతి సందర్భం గా జిల్లా కలెక్ట రేట్ లో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమం లో ఆయన పాల్గొని పాప న్న గౌడ్ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కి సర్దార్ స ర్వాయి పాపన్నగౌడ్ చూపిన మార్గం నేటి తరానికిఆదర్శప్రాయమ న్నారు.సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌర వంక ల్పించే దిశగా ప్రభుత్వాలు చేప డుతున్న సంక్షేమ, అభివృద్ధి కా ర్యక్రమాలను ప్రజలు సద్వినియో గం చేసుకోవాలని కోరారు. పాప న్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తి గా తీసుకొని సమానత్వం, సామాజి క న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో ఎస్.డీ సీ రా జేందర్ గౌడ్, జిల్లా బీసీ



సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్,సూ పరింటెండెంట్ అఖిలప్రసన్న, గౌ డ సంఘం నాయకులు సతీష్ గౌ డ్,రఘురామయ్య, వెంకటేష్,గు ర్నాథ్, కలాల్ ఆనంద్ గౌడ్, స ర్పంచి శేఖర్ గౌడ్,ఉట్కూర్ మం డలానికి చెందినగౌడ సంఘం నా యకులు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగు లు, సిబ్బంది,తదితరులు పాల్గొ న్నారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి.

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

- పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

- డ్రైన్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి.

- వైకుంఠధామం నిర్మాణ పనులను పరిశీలన.

- ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- మున్సిపాలిటీలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, డిఈఈ, ఎఈ, సంబంధిత కౌన్సిలర్లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు త్రాగునీటి సౌకర్యం మెరుగుపడేలా పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. అమ్మ గార్డెన్ ప్రాంతంలో నిర్మిస్తున్న సిసి. రోడ్లు, డ్రైన్ల పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని, పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైకుంఠధామం నిర్మాణ పనులను పరిశీలించి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించి, పారిశుధ్య పనులను మరింత మెరుగుపరచి, ప్రధాన రహదారులు, నివాస ప్రాంతాలు, వాణిజ్య ప్రాంతాలలో నిరంతరం పరిశుభ్రత ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా చెత్త సేకరణ, తరలింపు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. కొంతమంది దుకాణ యజమానుల ట్రేడ్ లైసెన్సుల కాల పరిమితి ముగిసినట్లు గుర్తించి లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియలో నిర్లక్ష్యం చేయరాదని, కాల పరిమితి ముగిసిన లైసెన్సులను నిబంధనల ప్రకారం వెంటనే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వాణిజ్య సంస్థల ట్రేడ్ లైసెన్సుల స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. డ్రైన్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని తెలిపారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కూరగాయల మార్కెట్‌ను సందర్శించి



మార్కెట్‌లో కల్పిస్తున్న సౌకర్యాలపై వ్యాపారులను వివరాలు తెలుసుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో అదనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని, పనులను వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. పెన్షన్ ఫైళ్ల పురోగతిని సమీక్షించి పెన్షన్ దరఖాస్తులు, ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా నిబంధనల ప్రకారం సకాలంలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

# సేవా స్ఫూర్తి.. స్నేహబంధం.. ఐకమత్యమే లక్ష్యంగా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

మామిడి తోటలో ఆత్మీయంగా సాగిన కుటుంబాల సమ్మేళనం

--- ముఖ్యఅతిథిగా జలగం వీరస్వామి



(స్పెషల్ కరస్పాండెంట్)కేసముద్రం, ఆగస్టు 18:కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల మధ్య స్నేహం, ఆత్మీయత, ఐకమత్యాన్ని మరింత బలోపేతం చేస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలిచే లక్ష్యంతో కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల సంక్షేమ పరపతి సంఘం తొలి ఆత్మీయ సమ్మేళనం మామిడి తోటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కుటుంబాల మధ్య పరస్పర సహకారం, ఆప్యాయత, సేవాభావం, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కుటుంబాల్లో ఎవరికి ఏ సమస్య వచ్చినా అందరూ ఒక కుటుంబంలా అండగా నిలవాలని, వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా సమాజ సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని పలువురు సూచించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ విద్యావేత్త, మహబూబాబాద్ జిల్లా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జలగం వీరస్వామి హాజరై సుదీర్ఘమైన, సందేశాత్మక ఉపన్యాసాన్ని అందించారు.ఈ సందర్భంగా జలగం వీరస్వామి మాట్లాడుతూ, ఒక కుటుంబం బలంగా ఉంటే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని, అనేక కుటుంబాలు ఐక్యంగా ముందుకు సాగితే బలమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. మన మధ్య ఉన్న చిన్నచిన్న భేదాలను పక్కనపెట్టి “సేవ, స్నేహం, ఐకమత్యం” అనే మూడు సూత్రాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.సమాజంలోని పేద, బలహీన కుటుంబాలకు అండగా నిలవడం, విద్యార్థులను ప్రోత్సహించడం, యువతకు మార్గనిర్దేశం చేయడం, మహిళలకు గౌరవం మరియు సముచిత స్థానం కల్పించడం, అవసరమైన వారికి ఆపదలో సహాయం చేయడం వంటి కార్యక్రమాలను సంఘం చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. సంఘం కేవలం ఒక సంస్థగా కాకుండా ప్రతి కుటుంబానికి ఆత్మీయ బంధువుగా, ప్రతి సమస్యకు అండగా నిలిచే సేవా వేదికగా ఎదగాలని సూచించారు.ఐకమత్యానికి వేదికగా సమ్మేళనంఈ ఆత్మీయ సమ్మేళనానికి మాజీ ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్, మాజీ ఎంపీటీసీ కొమ్ము రాహుల్, కొమ్ము వెంకన్న, కొమ్ము యాకయ్య, కొమ్ము ఊశయ్య గారి సంజీవ, కొమ్ము నరసయ్య గారి సంజీవ తదితరులు హాజరయ్యారు. వీరితో పాటు కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల పెద్దలు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్ మాట్లాడుతూ, కొమ్ము మరియు అనుబంధ కుటుంబాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐకమత్యాన్ని మరింత బలోపేతం చేసేలా ఇలాంటి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. కుటుంబాల మధ్య స్నేహం, ఆత్మీయత, పరస్పర సహకారం పెంపొందించడంతో పాటు సమాజంలోని అవసరమైన వారికి అండగా నిలిచే విధంగా సంఘం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.నూతన కమిటీ సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండాలని సూచించారు. సంఘం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది ఐకమత్యానికి, సేవా స్ఫూర్తికి ఆదర్శంగా నిలవాలని రాహుల్ ఆకాంక్షించారు.సమ్మేళనంలో కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల సంక్షేమ సంఘానికి నూతన కమిటీని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రెసిడెంట్ గా కొమ్ము శ్రవణ్ కుమార్వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెండెల లక్ష్మణ్ప్రధాన కార్యదర్శి గా పందుల సారయ్యప్రచార కార్యదర్శి గా పెండెల రవికుమార్కోశాధికారులు గా కొమ్ము ముత్తయ్య గారి సంజీవ, పందుల వేణు మాధవ్ ఎన్నిక కాగా..

### కార్యవర్గ సభ్యులుగా..

కడారి నాగయ్య, ఒడ్డారి వెంకన్న,

పందుల శ్రీను, కొమ్ము సునీల్, కొమ్ము రామకృష్ణ, కొమ్ము నిఖిల్, మామిళ్ల ప్రేమ్ కుమార్, కొమ్ము అబ్రహం గారి రవి, పట్ల నవీన్, గుడెల్లి దిలీప్, కొమ్ము నరేష్, కొమ్ము మురళి ఎన్నికయ్యారు.సంఘం నూతన కమిటీకి మార్గనిర్దేశం చేసేందుకు ప్రముఖ విద్యావేత్త, విశ్రాంత ఉపాధ్యాయులు కొమ్ము డేవిడ్, కొమ్ము నరసయ్య గారి సంజీవ, కొమ్ము సత్యం, కొమ్ము వీరాస్వామి, కొమ్ము ఎల్లయ్య గారి యాకయ్య, పందుల సంజీవ, తెలుగు పండిట్ జలగం వీరస్వామి, గుండెపాక యాకయ్య, బండ ఆశయ్య, కొమ్ము యాకయ్య గారి వెంకన్న, కొమ్ము ఉషయ్య గారి సంజీవ, ఇమ్మడి వీరభద్రం, దాసరి నాగయ్య, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, మెరుగు ఉపేందర్, కొమ్ము క్రిష్టఫర్ తదితరులను ముఖ్య సలహాదారులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉంటామని తెలిపారు. సంఘం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి, ఆర్థిక సహకారం, యువత అభివృద్ధి, మహిళా సాధికారత, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.అందరి అండతో సంఘాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాం: అధ్యక్షుడు శ్రవణ్ కుమార్నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు కొమ్ము శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, తమపై ఉంచిన బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తున్నామని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రతి కుటుంబానికి చేరువగా ఉండేలా పనిచేస్తామని అన్నారు.విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, యువతకు మార్గనిర్దేశం, మహిళల సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. అవసరమైన ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని హామీ ఇచ్చారు.“మనమంతా ఒక్కటిగా ఉంటే ఏ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చు.. మన ఐకమత్యమే మన బలం.. మన సేవే మన గుర్తింపు” అనే స్ఫూర్తితో సంఘాన్ని ముందుకు తీసుకెళ్లాలని సభ్యులు ప్రతిజ్ఞ చేశారు.కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల సంక్షేమ సంఘం తొలి ఆత్మీయ సమ్మేళనం కుటుంబాల మధ్య స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తూ, భవిష్యత్ తరాలకు ఐకమత్యం, మానవత్వం, సేవా స్ఫూర్తికి ఆదర్శంగా నిలిచేలా ఘనంగా ముగిసిన కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి పందుల సారయ్య వందన సమర్పణ గావించారు.

## సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ తెలంగాణ :వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సందర్భంగా సందర్భంగా సామాజిక సమానత్వం, బడుగు--బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.మంగళవారం ఐ డి ఓ సి సమావేశం హాలు నందు ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఐఏఎస్,ముఖ్య అతిథిగా హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగాలని సూచించారు.జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ లు ఉమా శంకర్ ప్రసాద్, వెంకటాచారి, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్,మాధవ రెడ్డి, జయపాల్ రెడ్డి, సి పి ఓ వెంకటేశ్వర్లు మల్లికార్జున గౌడ్, వెంకటయ్య గౌడ్, బీసీ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చక్కగా చదువుకునేందుకు మెరుగైన వాతావరణం కల్పించాలి..!

– గాజులపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కుష్బూ గుప్తా






మహబూబ్ నగర్ ఆగస్టు 18 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్) ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు చక్కగా చదువుకునేందుకు మెరుగైన వాతావరణం కల్పించాలని మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా అన్నారు. మంగళవారం మహబూబ్నగర్ రూరల్ మండలం గాజులపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. అక్షయపాత్ర ద్వారా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం 10వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రస్తుతం ఏ పాఠ్యాంశం జరుగుతోందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బయాలజీ చదువుతున్నామని తెలపగా, చదువు ఎలా సాగుతోంది, ఉపాధ్యాయులు పాఠాలను బాగా బోధిస్తున్నారా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు.పాఠశాలలో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు అందుబాటులో ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి తరగతి గదిలో ఫ్యాన్లు, లైట్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన విద్య అందించాలని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

## అనుమతులు లేకుండా మద్యం తరలింపు.. కలెక్టర్ కుష్బూ గుప్త సీరియస్

– అనుమతులు లేకుండా మద్యం తరలిస్తున్న వాహనం సీజ్‌కు ఆదేశం





మహబూబ్నగర్ ఆగస్టు 18 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మహబూబ్నగర్ రూరల్ మండలం గాజులపేట గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో అనుమతులు లేకుండా మద్యం తరలిస్తున్న వాహనాన్ని కలెక్టర్ గుర్తించారు. గ్రామంలోని బెల్ట్‌షాపులకు అనధికారికంగా మద్యం విక్రయిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దీంతో ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, వాహనాన్ని స్వాధీనం చేసుకోవాలని సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అలాగే, అక్రమ మద్యం విక్రయాలకు సంబంధించి బాధ్యులైన వారి లైసెన్స్ రద్దుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీల్లో మహబూబ్‌నగర్ రూరల్ తహసీల్దార్, ఎం.పి.డి. ఓ , ఎం.పి. ఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

## బంపర్‌పై చిన్నారులు.. బడి వాహనంలో బరితెగింపు! నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల ప్రమాదకర ప్రయాణం

పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంపై తల్లిదండ్రుల ఆగ్రహం -- అధికారుల తక్షణ తనిఖీలకు డిమాండ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 18 (లోకల్ గైడ్):విద్యార్థులను సురక్షితంగా పాఠశాలకు తరలించాల్సిన వాహనాల్లోనే నిబంధనలకు విరుద్ధంగా ప్రమాదకర ప్రయాణం చేయించడం ఆందోళన కలిగిస్తోంది. సింగరేణి మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు టాటా ఏస్ వాహనం వెనుక బంపర్‌పై నిల్చుని ప్రయాణిస్తున్న దృశ్యాలు కనిపించాయి.వాహనం లోపల సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించడంతో పాటు, పైభాగంలో పెద్ద సంఖ్యలో పాఠశాల బ్యాగులను ఉంచి తరలిస్తున్నట్లు కనిపించింది. ముఖ్యంగా వాహనం వెనుక భాగంలో ఎలాంటి రక్షణ లేకుండా చిన్నారులు నిల్చుని ప్రయాణించడం తీవ్ర ప్రమాదకరమని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వాహనం అకస్మాత్తుగా బ్రేక్ వేసినా, అదుపుతప్పినా లేదా మరో వాహనం ఢీకొన్నా బంపర్‌పై ఉన్న విద్యార్థులు రోడ్డుపై పడిపోయే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన పాఠశాల యాజమాన్యం ఇలాంటి ప్రమాదకర రవాణాను ఎలా అనుమతిస్తోందని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

### అధికారులు స్పందించాలి:

విద్యార్థుల రవాణా విషయంలో భద్రతా నిబంధనలు పాటించని వాహనాలను వెంటనే తనిఖీ చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. సంబంధిత విద్యాశాఖ, రవాణా, పోలీసు అధికారులు స్పందించి వాహనాన్ని తనిఖీ చేయడంతో పాటు, విద్యార్థుల ప్రాణాలకు ముప్పు కలిగించే రీతిలో రవాణా కొనసాగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.చిన్నారుల ప్రాణాలతో చెలగాటం వద్దు.. భద్రతే ముఖ్యం!

## రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం.. పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

– విధుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించబోమన్న జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త



మహబూబ్నగర్ ఆగస్టు 18 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మహబూబ్‌నగర్ రూరల్ మండలం గాజులపేట గ్రామపంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రామపంచాయతీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించిన కలెక్టర్, గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే నిధులు వినియోగించినట్లు గుర్తించారు. అలాగే, పంచాయతీ కార్యదర్శి చూపించిన కొన్ని తీర్మానాలు నకిలీవి గా ఉన్నట్లు పరిశీలనలో తేలింది రికార్డుల నిర్వహణకు సంబంధించిన పత్రాలు కూడా సక్రమంగా లేవని కలెక్టర్ గుర్తించారు. దీంతో గాజులపేట పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గ్రామపంచాయతీ నిధుల వినియోగం, రికార్డుల నిర్వహణలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దోమల నివారణ కోసం వినియోగించే ఫాగింగ్ మిషన్ల వివరాలు, వాటి సంఖ్య, నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను కూడా ఆమె పరిశీలించారు.

## కారేపల్లి పీహెచ్‌సీని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేయాలి ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలపై సీపీఎం సర్వే -- వైద్యులు, సిబ్బంది, మందులు, పరికరాలు అందించాలని డిమాండ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి , ఆగస్టు 18 (లోకల్ గైడ్ ) : ఏజెన్సీ ప్రాంత పేద, గిరిజన ప్రజలకు ప్రభుత్వ వైద్యం పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కారేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా (సీహెచ్‌సీ) అప్‌గ్రేడ్ చేసి, 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని కోరారు.మంగళవారం కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పీహెచ్‌సీలో నెలకొన్న సమస్యలను సీపీఎం బృందం పరిశీలించి సర్వే నిర్వహించింది. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్య సిబ్బంది, మందుల లభ్యత, వైద్య పరికరాలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలోని పేద, గిరిజన ప్రజలు ప్రభుత్వ వైద్యంపైనే ఆధారపడుతున్నారని తెలిపారు. ఆసుపత్రిలో ఎక్స్‌రే వంటి కీలక రోగ నిర్ధారణ పరికరాలు అందుబాటులో లేకపోవడంతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడంతో పాటు, మాణిక్యారం--చీమలపాడు ప్రాంతంలో కొత్త పీహెచ్‌సీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, వైద్యులు, సిబ్బంది, 102 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఖాళీగా ఉన్న మహిళా వైద్యురాలు, ఫార్మాసిస్ట్, సూపర్‌వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.మారుమూల ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్యం మరింత చేరువయ్యేలా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. కారేపల్లి పీహెచ్‌సీని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.ఈ సర్వేలో సీపీఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, యనమనగండ్ల రవి, కొండబోయిన ఉమావతి, బానోత్ బన్సీలాల్, తలారి దేవప్రకాష్, కేశగాని ఉపేందర్, ముక్కా సీతారాములు, దాసరి మల్లయ్య, అజ్మీర్ శోభన్, రేగళ్ల మంగయ్య, ముండ్ల ఏకాంబరం, పండగ కొండయ్య, ఎండీ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\